www.aakshitha.com
People's voice
# అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక
epaper.aakshitha.com
akshithanews akshithatelugudaily
సంపుటి : 14 సంచిక : 229 | ఆదివారం 21, ఏప్రిల్ 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8, + ట్యాబ్ 8 వెల : రూ.5.00




## నేను కరెంట్ తీగ లాగే సన్నగా ఉంటా..
### టచ్ చేస్తే షాక్ సాలిడ్‌గా ఉంటుంది

కెసిఆర్‌కు మరోమారు రేవంత్ హెచ్చరిక

మెదక్ అభ్యర్థి నీలం నామినేషన్‌లో పాల్గొన్న సిఎం

కరెంట్ వైర్ కూడా నా లాగా సన్నగా ఉంటది, దాన్నిటచ్ చేస్తే షాకే సాలిడ్ గా ఉంటుంది ' అంటూ ఊసరవెల్లి సినిమాలో ఎన్టీఆర్ చెప్పిన డైలాగుల్ని రేవంత్ రెడ్డి.. రాజకీయ ప్రసంగాల్లో తనకు అన్వయించుకుని ..కేసీఆర్‌ను హెచ్చరిస్తున్నారు. మెదక్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ నామినేషన్ కార్యక్రమంలో రేవంత్ పాల్గొని తర్వాత జరిగిన బహిరంగసభలో ప్రసంగించారు.



2లో



## బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు తోడు దొంగల పార్టీలు

ముచ్చటగా మూడోసారి కేంద్రంలో ప్రధానిగా మోదీ ప్రమాణ స్వీకారం చేయబోతున్నారని బీజేపీ నేత ఈటెల రాజేందర్ అన్నారు.

వార్త 2లో



## కాంగ్రెస్ నాయకుడు మోత్కుపల్లి నర్సింహులుకు అస్వస్థత

మాజీ మంత్రి, కాంగ్రెస్ నాయకుడు మోత్కుపల్లి నర్సింహులు అస్వస్థతకు గురయ్యాడు. బీపీ, షుగర్ లెవల్స్ తగ్గడంతో ఆయనను కుటుంబ సభ్యులు ఆస్పత్రిలో చేర్పించారు.

వార్త 2లో



## కృతజ్ఞత ఏదీ?
### భట్టిపై వీహెచ్ ఆగ్రహం

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను తానే రాజకీయాల్లోకి తీసుకొచ్చానని, అయినా ఆయనకు కృతజ్ఞత లేదని కాంగ్రెస్ సీనియర్ నేత వి. హనుమంతరావు మండిపడ్డారు. తనకు ఖమ్మం టికెట్ రాకుండా కుట్రచేస్తున్నారని ఆరోపించారు. తనపై సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేస్తున్న వారిపై చర్యలు కోరుతూ శనివారం అంబర్‌పేటలోని తన నివాసంలో దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తాను బీజేపీకి అనుకూలంగా మాట్లాడినట్టు కొందరు సోషల్ మీడియా వేదికగా దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఇలా అసత్య ప్రచారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. కాగా, తాను ఖమ్మం సీటు అశించానని, అయితే.. అందుకు భట్టితో సహా పలువురు అడ్డుపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.. తనలాంటి సీనియర్ నేత కూడా సీటు కోసం అందర్నీ అడుక్కోవలసిని పరిస్థితికి తెచ్చారంటూ వాపోయారు.

## గురుకుల పాఠశాలల్లో కలుషిత ఆహారాలా

వరుస సంఘటనలపై హరీష్ రావు ఆగ్రహం
కాంగ్రెస్ సర్కార్ పై విమర్శలు
కనీసం విద్యార్థులకు మంచి ఆహారం కూడా ఇవ్వలేరా
మరోసారి ఇటివంటి ఘటనలు లేకుండా చూడండి..

వివరాలు 2లో..





వివరాలు 2లో..

## తేల్చుకుందాం రా..
### రేవంత్ కు డీకే అరుణ సవాల్

ఎన్నికల ప్రక్రియ ప్రారంభమయ్యాక సీఎం రేవంత్ రెడ్డి మహబూబ్‌నగర్ పార్లమెంట్ పరిధిలో పర్యటించారని.. మహిళా అన్న ఇంగితలేకుండా నోటికి వచ్చినట్లు మాట్లాడుతు న్నారని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ వాళ్లు ముప్పేటదాడి చేస్తున్నారని.. సోయిలేకుండా రాక్షసులు.. రాబంధు వులలాగా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు.



## తెలంగాణకు బీజేపీ అగ్రనేతలు..

లోక్‌సభ ఎన్నికల్లో రెండంకెల సీట్లు సాధించడమే ధ్యేయంగా బీజేపీ అగ్రనాయకత్వం తెలంగాణలో పర్యటించనుంది. ఇప్పటికే ఎన్నికల ప్రచారాన్ని స్పీడప్ చేసిన బీజేపీ.. నామినేషన్లు ముగిసిన వెంటనే మరింత వేగం పెంచనున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఏప్రిల్ 27న హైదరాబాద్‌కు రానున్నారు.

వార్త 2లో




## నామినేషన్ దాఖలు చేసిన గాలి అనిల్ కుమార్

సంగారెడ్డి,అక్షిత ప్రతినిధి :

రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ కొనసాగుతోంది. జహీరాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి వల్లూరు క్రాంతికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ స్పీకర్, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, జడ్పీ చైర్మన్ మంజు శ్రీరెడ్డి, మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ పాల్గొన్నారు.

## బీజేపీ ఆ విషయంలో వెనకడుగేయదు..
### అమిత్ షా స్పష్టీకరణ

కాంగ్రెస్ పార్టీ వెనకబడిన తరగతులకు వ్యతిరేకమని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఆరోపించారు. రాజస్థాన్‌లోని కోటా లోక్‌సభ ఎంపీ అభ్యర్థి ఓం బిర్లాకు మద్దతుగా జరిగిన ఎన్నికల ర్యాలీలో షా ప్రసంగించారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల రిజర్వేషన్లను విపక్షాలు తొలగించాలని కోరుతున్నప్పటికీ.. బీజేపీ ఎట్టిపరిస్థితుల్లో వాటిని తొలగించదన్నారు.



వార్త 2లో

వివరాలు 2లో..



## సంస్కరణలు.. సరికొత్త ఆలోచనలు ఆయనకే సొంతం

నాగర్ కర్నూలు అభ్యర్థి ఆర్ఎస్పీకి కెటిఆర్ ప్రశంసలు

# బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు తోడు దొంగల పార్టీలు

**కామారెడ్డి, అక్షిత ప్రతినిధి :**

ముచ్చటగా మూడోసారి కేంద్రంలో ప్రధానిగా మోదీ ప్రమాణ స్వీకారం చేయబోతున్నారని బీజేపీ నేత ఈటెల రాజేందర్ అన్నారు. శనివారం జిల్లాలోని ఎల్లారెడ్డి నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఈటెల మాట్లాడుతూ.. రాష్ట్రంలో బీఆర్ ఎస్, కాంగ్రెస్ రెండు తోడు దొంగల పార్టీలని విమర్శించారు. కేసీఆర్ అహంకారంతో సహచర మంత్రులను, నాయకులను, ప్రజలని మర్చిపోయారని.. ఫలితంగా చిత్తుగా ఓడిపోయారని వ్యా ఖ్యలు చేశారు. బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే నష్టమే తప్ప, లాభం లేదని.. రాష్ట్రానికి ఒరిగేదేమి లేదన్నారు. హామీల అమలులో కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని దుయ్యబట్టారు.

## ఆ పథకాలకు అడ్డుపడ్డది కేసీఆరే...

రెండు లక్షల రుణమాఫీ ఇస్తానని చెప్పిన రేవంత్ రెడ్డి రైతులను పూర్తిగా మోసం చేశారన్నారు. రెండు లక్షల రుణమాఫీ చేసే దమ్ము సీఎం రేవంత్ రెడ్డికి లేదని.. అతనితో కాదన్నారు. కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం ఇస్తా అని చెప్పిన హామీ సైతం లేదన్నారు. 17 సీట్లు గెలిపిస్తే రాహుల్ గాంధీ ప్రధాని అవుతారని అంటున్న రేవంత్ రెడ్డికి చెప్తున్నా... జీవితంలో ప్రధానిగా రాహుల్ అవ్వడం పగటి కలనే అంటూ ఎద్దేవా చేశారు. ఇతర పార్టీ ఎమ్మెల్యేలను, ఇతర పార్టీ నాయకులను చేర్చుకోవాలని చూస్తున్నారు తప్ప.. ప్రజల సంక్షేమం కోసం పనిచెయ్యట్లేదని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక పథకాలు రాష్ట్రంలో అమలు కాకుండా అడ్డుపడ్డది కేసీఆర్ అని అన్నారు.

# కాంగ్రెస్ నాయకుడు మోత్కుపల్లి నర్సింహులుకు అస్వస్థత

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

మాజీ మంత్రి, కాంగ్రెస్ నాయకుడు మోత్కుపల్లి నర్సింహులు అస్వస్థతకు గురయ్యాడు. బీపీ, షుగర్ లెవల్స్ తగ్గడంతో ఆయనను కుటుంబ సభ్యులు ఆస్పత్రిలో చేర్పించారు. బేగంపేటలోని వెల్‌నెస్ హాస్పిటల్‌లో మోత్కుపల్లికి చికిత్స అందిస్తున్నారు. మాదిగలకు కాంగ్రెస్ పార్టీలో అన్యాయం చేశారంటూ నిన్న దీక్ష చేయడంతో బీపీ, షుగర్ లెవల్స్ పడిపోయాయి. ఆయన ఆరోగ్యంపై కుటుంబ సభ్యులు ఆందోళనకు గురవుతున్నారు.

# తెలంగాణకు బీజేపీ అగ్రనేతలు..

## త్వరలో ప్రధాని మోదీ, అమిత్ షా పర్యటన

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

లోక్‌సభ ఎన్నికల్లో రెండంకెల సీట్లు సాధించడమే ధ్యేయంగా బీజేపీ అగ్రనాయకత్వం తెలంగాణలో పర్యటించనుంది. ఇప్పటికే ఎన్నికల ప్రచారాన్ని స్పీడప్ చేసిన బీజేపీ.. నామినేషన్లు ముగిసిన వెంటనే మరింత వేగం పెంచనున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఏప్రిల్ 27న హైదరాబాద్‌కు రానున్నారు. ఆయన తన పర్యటనలో ఎన్నికల్లో అనుసరించిన వ్యూహాలపై బీజేపీ నేతలతో చర్చించనున్నారు. హైటెక్ సిటీ నోవాటెల్‌లో ఐటీ నిపుణులతో మోదీ భేటీ కానున్నారు. అక్షరాస్యత ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఓటింగ్ శాతం పెంచడమే ధ్యేయంగా వారితో చర్చించనున్నారు. మోదీ పర్యటన తరువాత కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా సైతం రాష్ట్రానికి రానున్నారు. ఆయన బీజేపీ కీలక నేతలకు ఎన్నికల వ్యూహాలపై చర్చించి, దిశానిర్దేశం చేయనున్నారు. ఈ లోపే బీజేపీ జాతీయాధ్య క్షుడు జేపీ నడ్డా సైతం రాష్ట్రంలో పర్యటించనున్నట్లు తెలుస్తోంది.

# గురుకుల పాఠశాలల్లో కలుషిత ఆహారాలా

### వరుస సంఘటనలపై హరీష్ రావు ఆగ్రహం
### కాంగ్రెస్ సర్కార్ పై విమర్శలు
### కనీసం విద్యార్థులకు మంచి ఆహ్వారం కూడా ఇవ్వలేరా
### మరోసారి ఇటివంటి ఘటనలు లేకుండా చూడండి..

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

నిర్మల్ జిల్లా నర్సాపూర్ మండలం కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో 11 మంది విద్యార్థినులు తీవ్ర అస్వస్థతకు గురైన ఘటనపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ట్విట్టర్ వేదికగా స్పందించారు. మొన్న భువనగిరి గురుకుల హాస్టల్లో కలుషిత ఆహారం తిని చనిపోయిన ప్రశాంత్ ఉదంతాన్ని మరవక ముందే మరో ఫుడ్ పాయిజన్ ఉదంతం వెలుగులోకి రావడం దారుణమన్నారు. నిర్మల్ జిల్లా నర్సాపూర్ మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో శుక్రవారం 11 మంది విద్యార్థినులు కలుషిత ఆహారం తిని తీవ్ర అస్వస్థతకు గురై ఆస్పత్రిలో చేరారని ఆయన పేర్కొన్నారు. బీఆర్ఎస్ పాలనలో దేశానికే ఆదర్శంగా నిలిచిన తెలంగాణ గురుకులాల పట్ల కాంగ్రెస్ నిర్లక్ష్య వైఖరికి ఈ ఉదంతాలు అద్దం పడుతున్నాయని ధ్వజమెత్తారు. ప్రభుత్వం వెంటనే బాధిత విద్యార్థులకు మెరుగైన చికిత్స అందించాలి. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# తేల్చుకుందాం రా..

## రేవంత్ కు డీకే అరుణ సవాల్

**మహబూబ్‌నగర్,అక్షిత ప్రతినిధి :**

ఎన్నికల ప్రక్రియ ప్రారంభమయ్యాక సీఎం రేవంత్ రెడ్డి మహబూబ్‌నగర్ పార్లమెంట్ పరిధిలో పర్యటించారని.. మహిళా అన్న ఇంగితలేకుండా నోటికి వచ్చినట్టు మాట్లాడుతు న్నారని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ వాళ్లు ముప్పేటదాడి చేస్తున్నారని.. సోయిలేకుండా రాక్షసులు.. రాబంధు వులలాగా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. "ఏది మాట్లాడినా కేసీఆర్ లాగా అరుణమ్మ ఊరుకుంటుందని అనుకుంటువ్నానా.. ఓటుకు నోటుకు కేసులో జైలుకు పోయిన చరిత్ర నీది. నీ బాగోతంపై చర్చించేందుకు నేను సిద్దం.. మీరు సిద్దమా" అంటూ సవాల్ విసిరారు. పదేళ్లకిందటి రేవంత్ రెడ్డిగా వ్యవహరిస్తే ముఖ్యమంత్రి పదవికే అవమానమన్నారు. సేవ అంటే సీఎంకు అర్థం తెలుసా అని ప్రశ్నించారు. "మహిళను అవమానం చేసేలా మాట్లాడుతున్నారు నన్ను పండపెట్టితొక్కుతారా రండి చూద్దాం" అంటూ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ ఓడిపోతుందనే భయంతో సీఎం మహబూబ్‌నగర్‌లో నామినేషన్ కోసం వచ్చారన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఆరోగ్యశ్రీ కింద పదిలక్షల రూపాయలు ఉచితంగా ఎంతమందికి ఇచ్చారో జాబిత విడుదల చేయాలని అందులో ఆయుష్మాన్ భారత్ నిధులెన్నో చెప్పాలని డిమాండ్ చేశారు. మొదట ఇచ్చిన హామీ మేరకు ఆగస్టు 15లోగా రుణమాఫీ చేయకుంటే సీఎం తన పగవికి రాజీనామా చేస్తారా అంటూ ఛాలెంజ్ విసిరారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత 15 రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని ప్రమాణం చేస్తారా అని అడిగారు. సీఎం ప్రతిసారి కాంగ్రెస్‌ను ఓడించేందుకు కుట్రచేస్తున్నారని మొసలి కన్నీరుకారుస్తున్నారని విమర్శించారు. ఇకనైనా సీఎం తన స్థాయికి తగినట్టుగా మాట్లాడం నేర్చుకోవాలని డీకే అరుణ హితవుపలికారు.

# సంస్కరణలు..సరికొత్త ఆలోచనలు ఆయనకే సొంతం

## నాగర్ కర్నూలు అభ్యర్థి ఆర్ఎస్పీకి కెటిఆర్ ప్రశంసలు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

సంచలనాలకు, సంస్కరణలకు, సరికొత్త ఆలోచనలకు పెట్టింది పేరు బీఆర్ఎస్ నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి, రిటైర్డ్ ఐపీఎస్ అధికారి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. నల్లమల ప్రాంతంలో పుట్టిన ఆయన తన ఆరేండ్ల పదవీకాలాన్ని వదులుకొని బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం బహుజనవాదాన్ని భుజాన ఎత్తుకొని ప్రజాసేవలోకి అడుగుపెట్టారని చెప్పారు. ఐపీఎస్‌గా పదవీలో ఉన్నప్పుడు పోలీస్ వ్యవస్థలో ఎన్నో వినూత్న మార్పులకు శ్రీకారం చుట్టారని తెలిపారు. ఫ్రెండ్లీ పోలీసింగ్‌కి ఆయనే ఆద్యుడని వెల్లడించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ తోపాటు ఐక్యరాజ్యసమితి కోసం ఒకప్పటి యుగోస్లావియాలో కూడా పని చేశారని గుర్తుచేశారు. తన సేవలకు గాను రాష్ట్రపతి పురస్కారం, యునైటెడ్ నేషన్స్ పోలీస్ మెడల్, పోలీస్ గ్యాలంట్రి మెడల్ వంటి ఎన్నో అత్యున్నత పురస్కారాలను అందుకున్నారని తెలిపారు. తెలంగాణ ఏర్పడ్డాక కేసీఆర్ నాయకత్వంలో జరిగిన గురుకుల విద్యావిప్లవంలో ప్రవీణ్ కుమార్ నిర్వహించిన పాత్ర అమోఘమైనదని చెప్పారు. సాంఘిక సంక్షేమ గురుకులాల ద్వారా ఎందరో బలహీనవర్గాలకు చెందిన విద్యార్థులు ఉన్నత చదువులు అందుకోవడానికి, ప్రతిష్టాత్మక విద్యాలయాల్లో సీట్లు సంపాదించడానికి.. జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో క్రీడలో రాణించడానికి తన తోడ్పాటును అందించారని తెలిపారు. ప్రవీణ్ కుమార్ ఇప్పుడు నాగర్‌కర్నూల్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా మన ముందుకు వస్తున్నారని వెల్లడించారు. సమర్థత గల నాయకులు పార్లమెంట్‌లో ఉంటే ఆ పదవికి వన్నె తేవడం ఖాయమని, మన సమస్యల పరిష్కారం తథ్యమన్నారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గళం.. నాగర్‌కర్నూల్‌కు బలమంటూ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. కాగా, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌పై బీఆర్ఎస్ పార్టీ ఓ వీడియోని విడుదల చేసింది.

# బీజేపీ ఆ విషయంలో వెనకడుగేయదు..

## అమిత్ షా స్పష్టీకరణ

**జైపూర్, అక్షిత ప్రతినిధి :**

కాంగ్రెస్ పార్టీ వెనకబడిన తరగతులకు వ్యతిరేకమని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఆరోపించారు. రాజస్థాన్‌లోని కోటా లోక్‌సభ ఎంపీ అభ్యర్థి ఓం బిర్లాకు మద్దతుగా జరిగిన ఎన్నికల ర్యాలీలో షా ప్రసంగించారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల రిజర్వేషన్లను విపక్షాలు తొలగించాలని కోరుతున్నప్పటికీ.. బీజేపీ ఎట్టిపరిస్థితుల్లో వాటిని తొలగించదన్నారు. "ప్రధాని నరేంద్ర మోదీ ఓబీసీ వర్గానికి చెందినవారు. వెనుకబడిన తరగతుల కోసం బీజేపీ అనేక పథకాలు అమలు చేస్తోంది. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లను తొలగించాలని కాంగ్రెస్ పార్టీ కోరినా.. మేం అలా చేయం. ఇది మోదీ గ్యారంటీ. కాంగ్రెస్ వెనుకబడిన తరగతులను (ఓబీసీ) వ్యతిరేకించే పార్టీ. అప్పటి యూపీఏ ప్రభు త్వం మండల్ కమిషన్ నివేదికను అమలు చేయలేదు. రిజర్వేషన్లపై పార్లమెం టులో చర్చ సందర్భంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ రెండున్నర గంటల పాటు దానికి వ్యతిరేకంగా మాట్లాడారు. వెనుకబడిన కమిషన్‌కు రాజ్యాంగ గుర్తింపు కల్పించేందుకు ప్రధాని మోదీ కృషి చేస్తున్నారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రాలు ప్రతి మూడు నెలలకోసారి విదేశాలకు విహారయాత్రలకు వెళ్తారు. ప్రియాంక గాంధీ ఎన్నికలున్నాయనే కారణంతో థాయ్‌లాండ్ నుంచి తిరిగి వచ్చారు. వారికి దేశ ప్రజలపై ప్రేమ ఎక్కడిది. యూపీఏ ప్రభుత్వ హయాంలో ఉగ్రవాదులు చొరబడి దాడులు చేసేవారు. బీజేపీ హయాంలో ఒక్క ఉగ్రదాడి జరిగిన దాఖలాలు లేవు. దేశంలోని అన్ని కేంద్ర సంస్థల్లో ఓబీసీలకు 27 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కృషిచేశాం. ప్రపంచవ్యాప్తంగా దేశ గౌరవాన్ని మోదీ పెంచారు. మా హయాంలో కమ్మరి, టైలర్లు, వడ్రంగులు, పడవలు తయారు చేసే వారు.. ఇతర చేతి వృత్తుల వారికి ఆర్థిక సాయం అందించేందుకు రూ.13,000 కోట్లు వెచ్చించి నైపుణ్యాభివృద్ధి, స్వయం ఉపాధి పథకాలతో అనుసంధానం చేశాం. గత 10 ఏళ్లలో ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చాం. ఈవీఎంపై కమలం గుర్తు బటన్‌ను గట్టిగా నొక్కండి. తద్వారా ఇటలీలో షాక్‌లు ఉద్భవించాలి. రాజస్థాన్‌లో బీజేపీ 25 సీట్లు సాధించబోతోంది. మేం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే బీజేపీని గెలిపిస్తాయి" అని షా పేర్కొన్నారు.

# కాంగ్రెస్‌ను ఇక నమ్మే పరిస్థితి లేదు

### ప్రజలు మళ్లీ బిఆర్ఎస్ గెలవాలనుకుంటున్నారు
### మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి వ్యాఖ్య

**సంగారెడ్డి, అక్షిత ప్రతినిధి :**

ప్రస్తుత పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీని నమ్మే స్థితిలో జనాలు లేరు అని మాజీ స్పీకర్, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు. జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ నామినేషన్ దాఖలు చేసిన అనంతరం పోచారం శ్రీనివాస్ రెడ్డి సంగారెడ్డిలో మీడియాతో మాట్లాడారు. జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవ ర్గం నుండి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా గాలి అనిల్ కుమార్ ఈ రోజు నామినేషన్ వేయడం జరిగిందని తెలిపారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలు కేసీఆర్‌కు తెలిసినట్టు ఎవరికి తెలియదన్నారు. ఓట్ల కోసం కాంగ్రెస్ పార్టీ ప్రజలను నమ్మించి వంచించింది. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను గాలికి వదిలేసింది.

# నేను కరెంట్ తీగ లాగే సన్నగా ఉంటా..

### టచ్ చేస్తే షాక్ సాలిడ్‌గా ఉంటుంది
### కెసిఆర్‌కు మరోమారు రేవంత్ హెచ్చరిక
### మెదక్ అభ్యర్థి నీలం నామినేషన్‌లో పాల్గొన్న సిఎం



**మెదక్, ,అక్షిత ప్రతినిధి :**

కరెంట్ వైర్ కూడా నా లాగా సన్నగా ఉంటది , దాన్నిటచ్ చేస్తే షాకే సాలిడ్ గా ఉంటుంది ' అంటూ ఊసరవెల్లి సినిమాలో ఎన్టీఆర్ చెప్పిన డైలాగుల్ని రేవంత్ రెడ్డి.. రాజకీయ ప్రసంగాల్లో తనకు అన్వయించుకుని ..కేసీఆర్‌ను హెచ్చరిస్తున్నారు. మెదక్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ నామినేషన్ కార్యక్రమంలో రేవంత్ పాల్గొని తర్వాత జరిగిన బహిరంగసభలో ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ పని అయిపోయిందని పిట్టలదొర కేసీఆర్ అంటుండు.. అదేమైనా నువు తాగే ఫుల్ బాటిలా అయిపోవడానికి.




ఇక్కడున్నది రేవంత్ రెడ్డి.. హైటెన్షన్ కరెంట్ వైర్.. బిడ్డా టచ్ చేసి చూడు.. చూస్తూ ఊరుకోవడానికి నేను జైపాల్ రెడ్డి, జానారెడ్డిని కాదు.. మా ప్రభుత్వాన్ని పడగొడతామంటే ఉరికించి కొడతా జాగ్రత్త' అంటూ కేసీఆర్ కు సీఎం రేవంత్ రెడ్డి మాస్ వార్నింగ్ ఇచ్చారు. కారు పని అయిపోయిందని కార్ఖానాకు పోయిందని.. ఇక బయటకు రాదన్నారు. వచ్చే పదేళ్లు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ పని అయిపోయిందని అన్నారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు ఆనాడు ఇక్కడి ప్రజలు మెదక్ గడ్డపై ఇందిరమ్మను గెలిపించారని సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు గుర్తుచేశారు. 1999 నుంచి 2024 వరకు 25 సంవత్సరాలు మెదక్ పార్లమెంట్ బీజేపీ, బీఆరెఎస్ చేతిలోనే ఉందన్నారు. ఆనాడు ఇందిరమ్మ తెచ్చిన పరిశ్రమలు తప్ప.. బీజేపీ, బీఆరెఎస్ ఈ ప్రాంతానికి చేసిందేం లేదని విమర్శించారు. పదేళ్ల బీఆరెఎస్ పాలనలో మెదక్ ప్రజలకు ఒరిగిందేం లేదు అని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. 'దుబ్బాకలో గెలిపిస్తే కేంద్రం నుంచి నిధులు తెస్తానన్న రఘునందన్ రావును అడుగుతున్నా.. మేమంతా బస్సులేసుకుని దుబ్బాక వస్తాం. నువ్వు తెచ్చిన నిధులేంటో.. చేసిన అభివృద్ధి ఏంటో చూపించు. పదేళ్లు మోదీ ప్రధానిగా ఉన్నారు. కేసీఆర్ సీఎం గా ఉన్నారు. ఈ పదేళ్లలో వీళ్లు తెచ్చిన పరిశ్రమలు ఎన్ని? చేసిన అభివృద్ధి ఏంటో చెప్పాకే ఓట్లు అడగాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాం అని సీఎం రేవంత్ రెడ్డి వెల్లిడించారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు రూ.10 లక్షల వరకు ఉచిత వైద్యాన్ని అందించే ప్రజా పాలన కాంగ్రెస్ సొంతం అని తెలిపారు. రూ.22,500 కోట్లతో పేదలకు ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు అందిస్తున్నాం, రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందించి ఆడబిడ్డలను ఆదుకుంటున్నాం అని అన్నారు. తాము ఆడబిడ్డల కళ్లలో ఆనందం చూస్తుంటే.. కడుపు మండిన మోదీ, కేసీఆర్ కాంగ్రెస్ ను ఓడించేందుకు కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. ప్రతీ పేదవాడికి సంక్షేమ ఫలాలను అందించే బాధ్యత తమదని భరోసా ఇచ్చారు. మల్లన్న సాగర్, రంగనాయక్ సాగర్ రైతుల భూములు గుంజుకున్న దుర్మార్గుడు బీఆరెస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి అని ఫైర్ అయ్యారు.

# ఇంటర్నేషనల్, డిజే,ప్రైమ్,స్కూల్ పేర్లతో విద్యార్థులను మోసం చేస్తున్న యాజమాన్యాలు..ఏఐఎస్ఎఫ్


**వరంగల్, అక్షిత బ్యూరో:**




పర్మిషన్స్ లేకపోయినా అడ్మిషన్ నిర్వహించడం నిబంధనలకు విరుద్ధం అడ్మిషన్లు ముసుగులో ఫీజులు మోత మోగిస్తున్నాయని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ల్యాదాల్ల శరత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, రంగల్ తమ్మెర భవన్ లో ఏఐఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని శరత్ మాట్లాడుతూ. రాష్ట్రంలో ఇంకా విద్యా సంవత్సరం పూర్తి కాకుండానే ప్రైవేట్ కార్పొరేట్ స్కూల్స్ 2024 25 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు మూసుగులో ఫీజులు మోత మోగిస్తున్నాయని అన్నారు కొన్ని స్కూల్స్ లో అప్పుడే అడ్మిషన్ పూర్తయినట్టు ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల యాజమాన్యాలు చెప్పడం బాధాకరమన్నారు. డ్జైట్ ప్రైవేట్ స్కూల్స్ లో ఫీజులు కొంత తక్కువగానే ఉండగా మిగిలిన ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలో మాత్రం పీజీల పేరుతో వసూలు దండ కొనసాగిస్తున్నారన్నారు ప్రైవేట్ కార్పొరేట్ ఇంటర్నేషనల్ స్కూల్ పేరుతో పుట్టగొడుగుల పుట్టకొస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలో నియంత్రించడంలో ప్రభుత్వాలు ,ప్రభుత్వాధికారులు గాని దొంద వైఖరిని ప్రదర్శిస్తున్నాయన్నారు విద్యను సంతలో సరుకుగా మార్చేశాయి అడ్మిషన్ తీసుకోవాలంటే డొనేషన్ల బుక్స్ కు సపరేటు యూనిఫామ్ సపరేట్ అని ఐఐటి ఫౌండేషన్ సపరేట్ సపరేట్ అని ఇలా రకరకాల బ్రోచర్స్ తోని పేర్లతోనే అడ్డగోలుగా ఫీజులు వసూలు చేస్తున్న ప్రభుత్వం మాత్రం చోద్యం చూస్తుందే తప్ప ఫీజులు నియంత్రించడంలో విఫలమైందన్నారు తల్లిదండ్రులు కార్పొరేట్ మోజు ప్రైవేట్ విద్యా సంస్థలకు కాసులు వర్షం వసులకు అవకాశంగా మారిందన్నారు ప్రభుత్వ నిబంధనలను పక్కనపెట్టి అక్రమ వసూళ్లకు తెరలేపుతున్నారు అన్నారు విద్య హక్కు చట్టం సెక్షన్ 6 నిబంధనలో ప్రకారం అడ్మిషన్ జరగాలి సెక్షన్ 11 ప్రకారం ప్రైవేట్ యాజమాన్యాలు గవర్నింగ్ బాడీ నిర్ణయించే పీజీ కంటే వసూలు చేయకూడదని ప్రభుత్వ నిబంధనలు ఉన్నా ఆ నిబంధన ప్రకారం విద్యార్థుల నుంచి వసు చేస్తున్న ఫీజులు వివరాలను నోటీసు బోర్డులో పెట్టాలని అన్నారు ఇంటర్నేషనల్ స్కూల్స్ పేర్లతో విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నారన్నారు. తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల దోపిడీని నియంత్రించాలని ఏఐఎస్ఎఫ్ అఖిలభారత విద్యార్థి ఫెడరేషన్ వరంగల్ జిల్లా సమితి డిమాండ్ చేస్తుంది ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మౌటం శివకుమార్ అభిరామ్ ప్రభాస్ సంతోష్ రాజు ఖలీల్ నరేష్ గోపి సాయి తదితరులు పాల్గొన్నారు.

# బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధిగా మచ్చ వివాకర్ రెడ్డి





**యాదాద్రి భువనగిరి అక్షిత బ్యూరో**

బీజేవైయం జిల్లా అధికార ప్రతినిధిగా గుండాల మండలం నూనెగూడెం గ్రామానికి చెందిన మచ్చ వివాకర్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు బీజేపీ జిల్లా కార్యాలయం ఉత్తర్వులు జారీచేసింది. మచ్చ వివాకర్ రెడ్డి భువనగిరి కేబిఆర్ ఇంజనీరింగ్ కాలేజీలో బీటెక్ పూర్తిచేశారు. అనంతరం హైదరాబాద్ హైటెక్ సిటీలో సాఫ్ట్ వేర్ జాబ్ చేస్తున్నాడు.ప్రధాన మంత్రి నరేంద్రమోడీ స్ఫూర్తితో రాజకీయాల్లోకి వచ్చానని, ఈ పదవి తనపై బాధ్యతను మరింత పెంచిందని మచ్చ వివాకర్ రెడ్డి అన్నారు.

# మధు యాష్కిగౌడ్ ని పరామర్శించిన ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క



**ఎల్బీనగర్ ,అక్షతప్రతినిధి**

టీ పీ సీ సీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్ గౌరవ మధుయాష్కి గౌడ్ ని ఉప ముఖ్యమంత్రి వర్యులు గౌరవ మల్లు భట్టి వి క్రమార్క శనివారం బంజారాహిల్స్ లోని ఆయన నివాసానికి వచ్చిపరామర్శించారు. మధుయాష్కి గౌడ్ తల్లి అనసూయ ఇటీవల మరణించిన నేపథ్యంలో...భట్టి విక్రమార్క ఆమె చిత్రపటానికి నివాళు లర్పించి తన సంతాపాన్ని ప్రకటించారు. మధుయాష్కి గౌడ్ కి సానుభూతిని తెలియజేశారు.

# హనుమాన్ జయంతి ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయాలు జరగకుండా దిశ నిర్దేశాలు చేస్తున్న ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి



**ఎల్బీనగర్, అక్షిత ప్రతినిధి**

రాబోయే హనుమాన్ జయంతి నేపథ్యంలో శనివారం



ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి నియోజకవర్గ పరిధిలోని మాజీ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, డివిజన్ల అధ్యక్షులు, ఉద్యమకారులు,నాయకులు,కార్యకర్తలు,పార్టీ అభిమానులచే తన కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ హనుమాన్ జయంతి కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని కోరారు. శోభాయాత్రకు వచ్చే భక్తులకు మంచినీరు, ప్రసాదం అందజేయడం జరుగుతుంది అని తెలిపారు. పార్టీలకు అతీతంగా ఇట్టి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు.అలాగే ఇట్టి శోభాయాత్ర హనుమాన్ జయంతి రోజు సాయంత్రం వనస్థలిపురం డివిజన్ పరిధిలోని గురుద్వారా రామాలయం నుంచి ప్రారంభం అయి సాహెబ్ నగర్ త్రినేత్ర ఆంజనేయ స్వామి ఆలయం వద్ద ముగుస్తుంది అని తెలిపారు.

# తనిఖీల పేరుతో గ్యాస్ వినియోగదారుల నుండి డబ్బులు వసూలు చేస్తున్న శ్రీ బాలాజీ హెచ్.పీ గ్యాస్ ఏజెన్సీ చిట్యాల వారిపై చర్య తీసుకోవాలి- సిపిఐ(ఎం) పార్టీ



**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

తనిఖీల పేరుతో గ్యాస్ వినియోగదారుల నుండి డబ్బులు వసూలు చేస్తున్న శ్రీ బాలాజీ గ్యాస్ ఏజెన్సీ చిట్యాల పై చర్య తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శనివారం నాడు సిపిఐ (ఎం) పార్టీ ఆధ్వర్యంలో చిట్యాల మండల డిప్యూటీ తహసీల్దారు కి మెమోరాండం సమర్పించడం జరిగింది.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు సబ్సిడీ గ్యాస్ లు ఇస్తున్నామని చెప్తున్నా ఏజెన్సీ వాళ్ళు మాత్రం రాత్రికి రాత్రి ప్రభుత్వ అధికారులకు తెలవకుండా గుండ్రాంపల్లి గ్రామంలో దప్పు చాటింపు చేసి గ్యాస్ వినియోగదారులు ఆధార్ కార్డు, 230 రూపాయలు చెల్లించి మీ ఇంటికి తనిఖీ చేయడానికి వచ్చిన వారికి ఇవ్వాలని చెప్పడంతో గ్రామంలో వినియోగదారులు చాలామంది శ్రీ బాలాజీ ఏజెన్సీ చిట్యాల కంపెనీ ఏజెంట్లకు డబ్బులు చెల్లించారు. తక్షణమే ప్రభుత్వ అధికారులు స్పందించి శ్రీ బాలాజీ ఏజెన్సీ చిట్యాల వారిపై తగు చర్యలు తీసుకోవాలని సిపిఐ (ఎం) పార్టీ డిమాండ్ చేస్తుంది.ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం) పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, మండల కమిటీ సభ్యులు కత్తుల లింగస్వామి, గుండ్రాంపల్లి గ్రామ శాఖ కార్యదర్శి కత్తుల యాదయ్య పాల్గొన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి బాబు జన్మదిన సందర్భంగా ప్రత్యేక పూజలు

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకొని వెళ్ళంకి తెలుగుదేశం పార్టీ నాయకులు శివాలయం దేవాలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు.ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ లో జరుగుతున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని,చంద్రబాబు నాయుడు ప్రజలకు ఇంకా చాలా రోజులు అతని రాజకీయ జ్ఞానాన్ని పంచాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వుండాలని శివాలయంలో అర్చన చేపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా రైతు సంఘం నాయకులు తాళ్లపల్లి సత్తిరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు పోచబోయిన నరసింహ,టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి నకరికంటి గణేష్, కర్రె మల్లేష్, తెలుగు యువత మండల నాయకులు పోచబోయిన మల్లేష్, కాంగ్రెస్ నాయకులు గంజి భాస్కర్, కందల రాజేష్ , తాటిపాముల రాజు, కుర్మ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి నల్లగొండ జిల్లాలో గులాబీ జెండా ఎగరడం ఖాయం...నిమ్మల నవీన్ రెడ్డి

**అక్షిత న్యూస్ మాడుగుల పల్లి:**



నా 15 ఏళ్ల రాజకీయ జీవితంలో 90 రోజులకే ప్రజా వ్యతిరేకత మూటగట్టుకున్న ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వమే పార్లమెంట్ ఎన్నికలు ఉన్నా కూడా రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఈ ఎన్నికల తర్వాత రైతులకు రైతు బీమా గోవిందేనని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నిమ్మల నవీన్ రెడ్డి అన్నారు. బోగస్ మాటలతో తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఎంతో కాలం నిలవదని ఆయన జోస్యం చెప్పారు. ఈ 90 రోజులకే ప్రజా వ్యతిరేకత మూటగట్టుకున్న ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వమేననీ అన్నారు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో గులాబీ జెండా ఎగరడం ఖాయమనీ.. ప్రజా సమస్యలపై పార్లమెంటులో గళమెత్తేందుకు ప్రజలు మనకు అవకాశం కల్పిస్తున్నారని ఆయన అన్నారు.

# వెంకటేశ్వర స్వామి గుడి అభివృద్ధి కాదా, కోమటి చెరువు చూడలేదా..ఖబడ్దార్ రఘునందన్ రావు..

**నంగునూరు, అక్షిత ప్రతినిధి:**

నంగునూరు మండలం సిద్దన్నపేట లో నంగునూరు మండల బిఆర్ఎస్ నాయకులు ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు హరీష్ రావు పై లేనిపోని నిందలు మోపుతున్నరు. బిజెపి అభ్యర్థి రఘునందన్ రావు దుబ్బాక ఎమ్మెల్యేగా 5 సంవత్సరాలు పరిపాలన చేశారు.కేంద్రంలో మీ ప్రభుత్వమే పరిపాలలో ఉన్నది దుబ్బాక ప్రజలకు ఏం చేసినవొ ఒకసారి దుబ్బాక ప్రజలను అడగమన్నారు. ఎన్నో హామీలు ఇచ్చినవు ఎన్నో పథకాలు తీసుకొస్తానన్నావు. దుబ్బాక ప్రజలకు కల్లబొల్లి మాటలు చెప్పి పదవి పొంది ఏమి చేయలేక దుబ్బాక ప్రజలకు నీవు చెల్లని ఓటుగా మారావు. మొన్నటి ఎమ్మెల్యే ఎన్నికలలో 50 వేల ఓట్లతోటి దుబ్బాక ప్రజలు నిన్ను ఓడగోట్టినారు. అపుడే మర్చిపోయారా దుబ్బాక ల చెల్లని ఓటు నీవు మెదక్ లో ఎలా చెల్లుతవు సిద్దిపేటలో నువ్వు కోమటి చేరుపై వాకింగ్ చేసినది అభివృద్ధి కాదా నంగునూరు మండలంలో కోనయిపల్లి గుడి అభివృద్ధి కాదా ఖబర్దార్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి మాజీ, మార్కెట్ చైర్మన్ ఎడ్ల సోమిరెడ్డి, రాగుల సారయ్య, పిఏసియస్ కోల రమేష్ గౌడ్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు అనగోని లింగం గౌడ్ వివిధ గ్రామాల ఎంపీటీసీలు బాబు, బెదురు తిరుపతి, మాజీ సర్పంచ్ కమలాకర్ రెడ్డి, సిద్దన్నపేట బిఆర్ఎస్ సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు బండి మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి అభ్యర్థి విజయం కోసం ప్రచారం చేస్తున్న పార్టీ శ్రేణులు



**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ పార్లమెంటు బిజెపి అభ్యర్థి విజయం కోరుతూ 62వ డివిజన్లలో డోర్ టు డోర్ క్యాంపెనింగ్ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే,మేయర్, టి రాజేష్ రావు విచ్చేసి మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా బిజెపి పార్టీ పార్లమెంట్ అభ్యర్థి ఆరూరి రమేష్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరడం జరిగింది. మరోసారి కేంద్రంలో బిజెపి పార్టీ అధికారం రావడం ఖాయమని ప్రధాని నరేంద్ర మోడీ మూడోసారి ప్రధానమంత్రి కావడం ఖాయమని అన్నారు. బిజెపి పార్టీ అధికారంలో ఉన్నప్పటి నుండి ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ క్యాంపెనింగ్ చేశారు. ఈ కార్యక్రమానికి మాజీ జిల్లా అధ్యక్షుడు దొంతి దేవేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ నార్లగిరి రామలింగం, డివిజన్ ప్రెసిడెంట్ భగవాన్ ఉపాధ్యాయ, అలిమ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# మధు యాష్కిగౌడని పరామర్శించిన కేంద్ర మాజీ మంత్రి జీ కే వాసన్

**ఎల్బీనగర్ , అక్షిత ప్రతిని**

టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్ ని కేంద్ర మాజీ మంత్రి జీ కే. వాసన్ శనివారం ఉదయం బంజారాహిల్స్ లోని ఆయన నివాసానికి వచ్చి పరామర్శించారు. మధుయాష్కి గౌడ్ గారి తల్లి అనసూయ ఇటీ వల మరణించిన నేపథ్యంలో.. వాసన్ ఆమె చిత్రపటాన్ని నివాళులర్పించి తన సంతాపాన్ని ప్రకటించారు. మధుయాష్కి గౌడకి సానుభూతిని తెలియజేశారు. వరంగల్ మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి కూడా మధుయాష్కి గౌడని పరామర్శించారు.



# రక్త దానం ఆపదలో ఉన్నవారికి ప్రాణ దానం

## సికేఎం కళాశాల ప్రిన్సిపాల్ డా,శశిధర్ రావు

**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ సికేఎం ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డా జి శశిధరావు అధ్యక్షతన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బాధ్యుడు డా కిషన్ రావు,సిబ్బంది ఆధ్వర్యంలో రక్త దాన శిబిరం నిర్వహించారు. కళాశాల ఎన్సిసి, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా ఏ ధర్మారెడ్డి లైబ్రరియన్ అనిల్ ఎన్సీసీ ఆఫీసర్ కెప్టెన్ డా సతీష్, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్స్ పి ధర్మయ్య, డా గంగయ్య, డా ఉదయలక్ష్మి,సూపరింటెండెంట్ శ్రీనివాస్, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థులు పాల్గోన్నారు.




# బచ్చన్నపేట మండలం కేంద్రం నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన యువకులు...



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రం నుండి శనివారం రోజున పోచంపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పులిగిల్ల కనకయ్య, కర్రె ప్రశాంత్,తెలుకంటి సాయి ప్రదీప్, కత్తుల భాస్కర్, బొమ్మెన అజయ్, బావ%శీ%డ్లపల్లి సంజయ్,తరుణ్,గంధమల్ల నాగరాజు, మంగళంపల్లి అనిల్, పోచంపల్లి శ్రీనివాస్, తదితరులు కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగింది. డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి జిల్లా పార్టీ కార్యాలయంలో వారిని కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట మండల అధ్యక్షుడు నూకల బాల్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాసాపేట రవీందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు కోడూరు మహాత్మ చారి, ఈదులకంటి వెంకట్ రెడ్డి, ఎంపీటీసీ అల్వాల రాధా ఎల్లయ్య, అల్వాల రమేష్, దేవరకొండ రమేష్, మంత్రి తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక

సంపాదకీయం...

# కార్పొరేట్ ధన దాహం!



భారత్‌తో సహా అనేక వెనుకబడిన దేశాల్లో బహుళజాతి కార్పొరేట్ సంస్థ నెస్లే విక్రయించే పిల్లల ఆహార ఉత్పత్తుల్లో చక్కెర శాతం ఎక్కువగా వుందన్న విషయం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. అంతర్జాతీయంగా ఫుడ్స్ అండ్ బెవరేజెస్ రంగంలో అతిపెద్ద వాటిలో ఒకటైన నెస్లే తయారుచేసి, వివిధ దేశాల్లో విక్రయిస్తున్న దాదాపు 150 పిల్లల ఆహార ఉత్పత్తులను బెల్జియం లేబరేటరీలో పరీక్షించారు. ఆరు మాసాల శిశువులకు ఉపయోగించే అన్ని సెరిలాక్ ఉత్పత్తుల్లో భారత్‌లో ఒక్కో ప్యాకెట్‌లో అదనంగా 2.7గ్రాముల చక్కెర వున్నట్లు తేలింది. ఇథియోపియా, థాయిలాండ్‌ల్లో విక్రయించే ఉత్పత్తుల్లో దాదాపు ఆరు గ్రాముల మేర చక్కెర వుందని స్విస్ ఎన్‌జిఓ పబ్లిక్ అండ్ ఇంటర్నేషనల్ బేబీ ఫుడ్ యాక్షన్ నెట్‌వర్క్ నివేదిక వెల్లడించింది. అదే సమయంలో బ్రిటన్, జర్మనీల్లో విక్రయించే ఉత్పత్తుల్లో ఎలాంటి అదనపు చక్కెరలు లేవు. అంటే బహుళజాతి సంస్థల ఉత్పత్తుల్లో సంపన్న దేశాలకు ఒకలా పేద దేశాల్లో మరో విధంగా ద్వంద్వ ప్రమాణాలు అనుసరిస్తున్నాయనీ, కార్పొరేట్ ధన దాహానికి భారత్ వంటి వెనుకబడిన దేశాల పిల్లల ఆరోగ్యం బలైపోతోందని తేటతెల్లమవుతోంది.

కొన్నేళ్ల క్రితం మన దేశంలో వివాదాస్పదమైన మ్యాగీ నూడిల్స్ కూడా నెస్లే సంస్థ ఉత్పత్తే కావడం గమనార్హం. నెస్లే కంపెనీకి అంతర్జాతీయంగా తక్కువ, మధ్య తరగతి ఆదాయం గల దేశాల్లోనే ఈ విక్రయాలు ఎక్కువగా వున్నాయి. కేవలం బ్రెజిల్, భారత్‌లోనే 40శాతం అమ్మకాలు జరుగుతుండడం గమనార్హం. భారత్‌లో 2022 సంవత్సరంలో రూ.20వేల కోట్ల విలువ చేసే సెరిలాక్ ఉత్పత్తులను నెస్లే విక్రయించిందంటే నాసి రకం ఉత్పత్తితో ఎంతగా లాభాలార్జించిందో! పిల్లలకు ఉద్దేశించిన ఏ ఆహార ఉత్పత్తుల్లోనూ అదనపు చక్కెరను అనుమతించరాదని ప్రపంచ ఆరోగ్య సంస్థ సిఫార్సు చేసినప్పటికీ, భారత రెగ్యులేటర్లు మాత్రం బేబీ ఫుడ్‌లో అదనంగా సుక్రోజ్, ఫ్రక్టోజ్ పరిమిత మొత్తంలో కలిపేందుకు అనుమతించడం దారుణం. ఇప్పటికే భారత్ 'మధుమేహానికి రాజధాని'గా పేరుగాంచింది. రెండేళ్లలోపు పిల్లలకు వారి ఆహారంలో అదనపు ఉప్పు లేదా చక్కెర ఇవ్వరాదని, అందువల్ల వారు అనేక వ్యాధులకు గురవుతారని నిపుణులు అంటున్నారు. భారత్‌లో ఈ తరహా ముప్పు బాగా ఎక్కువగా వుందని, దాంతో పిల్లల్లో ఊబకాయం పెరుగుతోందని ప్రభుత్వ సర్వేల్లో వెల్లడైంది కూడా. ఇటీవల బోర్నవిటా ఉత్పత్తులపైనా వివాదం చెలరేగింది. ఈ నేపథ్యంలో తాజాగా స్విస్ ఎన్‌జిఓ నివేదికలోని విషయాలపై లోతైన దర్యాప్తు సాగాలి. కేంద్ర ప్రభుత్వం ఎఫ్‌ఎస్‌ఎస్‌ఎఐని అందుకు ఆదేశించినట్టు వార్తలచ్చాయి. అయితే వారి పరిశీలన, దర్యాప్తుపై విశ్వసనీయత కొరవడుతోంది. మ్యాగీ నూడిల్స్‌ను తొలుత నిషేధించి, కొంత కాలం తరువాత ఏవేవో వివరణలిచ్చి నెస్లే తిరిగి అమ్ముకోవడానికి ప్రభుత్వం అనుమతించిన విషయాన్ని పలువురు గుర్తు చేస్తున్నారు. ఇప్పుడు కూడా తూతూమంత్రంగానే జరుగుతుందన్న సందేహాలు కలుగుతున్నాయి. బహుళజాతి సంస్థల ధన దాహానికి పసిపిల్లల ఆరోగ్యం బలికారాదంటూ పలు వర్ధమాన దేశాలు నాసిరకం ఉత్పత్తుల కట్టడికి చర్యలు చేపట్టాయి. చిలీలో ఏర్పడిన వామపక్ష ప్రభుత్వం జంక్‌ఫుడ్‌కు సంబంధించిన అడ్వర్టైజ్‌మెంట్లపై భారీగా పన్నులు వేయడంతోపాటు ప్యాకెట్లపై హెచ్చరికలు ముద్రించాలని నిబంధనలు విధించింది. పర్యవసానంగా గడచిన సంవత్సరన్నర కాలంలో అటువంటి పదార్థాల వినియోగం 25 శాతం తగ్గింది. తాము నిర్దేశించిన పరిమితికి లోబడే చక్కెర ఉండాలని సింగపూర్ ప్రభుత్వం పెప్సికో, కోకాకోలా కంపెనీలకు నిబంధన విధించింది. అంత భారీ బహుళజాతి కంపెనీలు కూడా ఆ దేశంలో ఆ నిబంధనలు అమలు చేయకతప్పడం లేదు. అందుకని అవి ఎంత చిన్న దేశాలైనా ప్రజల ఆరోగ్యంపట్ల శ్రద్ధతో ఆంక్షలు విధిస్తే ఎంతపెద్ద కంపెనీలైనా వాటిని ఉల్లంఘించడానికి వీల్లేదు. సార్వభౌమాధికారం శక్తి అది. ప్రపంచంలో రెండవ అతి పెద్ద జనాభాగల సర్వసత్తాక గణతంత్ర భారత దేశంలో ప్రపంచ ప్రమాణాలకు అనుగుణమైన రీతిలోనే ఆహార ఉత్పత్తులుండేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలి.

## నెస్లే ఉత్పత్తుల్లో అధిక చక్కెరపై దర్యాప్తు

### ఎఫ్‌ఎస్‌ఎస్‌ఎఐకు కేంద్రం ఆదేశం




**న్యూఢిల్లీ :**

నెస్లే ఇండియా భారత్‌లో విక్రయించే బేబీ ఉత్పత్తుల్లో అధిక చక్కెర శాతం వుందన్న వార్తలను పరిగణనలోకి తీసుకొని తక్షణమే దర్యాప్తు చేపట్టాలని, ఆ కంపెనీపై తగిన చర్యలు తీసుకోవాలని భారత ఆహార భద్రత, ప్రమాణాల సంస్థ (ఎఫ్‌ఎస్‌ఎస్‌ఎఐ)ను కేంద్ర వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆదేశించింది. ఈ మేరకు ఎఫ్‌ఎస్‌ఎస్‌ఎఐ సిఇఓ కమలా వర్ధనరావుకు వినియోగదారుల వ్యవహారాల కార్యదర్శి నిధి ఖరే లేఖ రాశారు. నెస్లే కంపెనీ భారత్, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాల్లో విక్రయించే బేబీ సెరిలాక్ ఉత్పత్తుల్లో నిర్దేశిత ప్రమాణాలకంటే అదనంగా 2.7 (గ్రాములు) చక్కెరను అధికంగా కలుపుతోందని స్విట్జర్లాండ్‌కి చెందిన దర్యాప్తు సంస్థ 'పబ్లిక్ ఐ' ఒక నివేదికను ప్రచురించింది. జర్మనీ, స్విట్జర్లాండ్, ఫ్రాన్స్, బ్రిటన్ వంటి ఇతర దేశాల్లో మాత్రం ఇటువంటి పరిస్థితి లేదని, నెస్లే ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తోందని విమర్శించింది. అధిక మోతాదులో చక్కెర ఉన్న పదార్థాలు తినడం వల్ల పిల్లల ఆరోగ్యం దెబ్బతింటుందని, ఊబకాయం వంటి రుగ్మతలకు దారితీస్తుందని 'పబ్లిక్ ఐ' హెచ్చరించింది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం దర్యాప్తునకు ఆదేశించింది.

## రెడ్మీ నోట్ 13 5జి సీరిస్‌కు హైపర్‌ఓఎస్

**న్యూఢిల్లీ :**

షావోమి తన రెడ్మీ నోట్ 13 5జి సిరీస్ స్మార్ట్‌ఫోన్లకు ఆండ్రాయిడ్ 14బేస్డ్ హైపర్ ఓఎస్ ఆపరేటింగ్ సిస్టమ్ అప్‌డేట్‌ను అందిస్తున్నట్లు తెలిపింది. దీన్ని రెడ్మీ నోట్ 13, రెడ్మీ నోట్ 13 ప్రో, రెడ్మీ నోట్ 13 ప్రో ప్లస్ మోడళ్లను కల్పిస్తున్నట్లు పేర్కొంది. దీంతో కొత్త లాక్ స్క్రీన్ అప్షన్, మల్టీ విండో సపోర్ట్, ఇంటరాక్టివ్ నోటిఫికేషన్ ఇతర పలు కొత్త ఫీచర్లు పొందవచ్చని తెలిపింది.




## విప్రోలో తగ్గిన 24,516 మంది ఉద్యోగులు

**బెంగళూరు :**




ఐటి కంపెనీల్లో కొత్త ఉద్యోగ నియామకాలు తగ్గిపోగా.. మరోవైపు ఉన్న వారిని వేలల్లోనే తీసేసినట్లు తెలుస్తోంది. దేశంలోనే నాలుగో అతిపెద్ద ఐటి కంపెనీ విప్రోలో ఏడాదిలో 9.5 శాతం ఉద్యోగులు తగ్గారు. ఆర్థిక సంవత్సరం 202324లో ఆ సంస్థలో నికరంగా 24,516 మంది ఉద్యోగులు తగ్గిపోయారు. దీంతో 2024 మార్చి ముగింపు నాటికి 2,58,570 నుంచి 2,34,054 మంది ఉద్యోగులకు తగ్గారు. ఇదే విషయాన్ని ఆ కంపెనీ ఆర్థిక ఫలితాల సందర్భంగా వెల్లడించింది. 202324 మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో విప్రో నికర లాభాలు 8 శాతం తగ్గి రూ.2,835 కోట్లుగా నమోదయ్యాయి. ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.3,074.5 కోట్ల లాభాలు సాధించింది. ఇదే సమయంలో రూ.23,190 కోట్లుగా ఉన్న రెవెన్యూ.. గడిచిన క్యూ4లో రూ.22,208 కోట్లకు తగ్గింది.

## హ్యుందాయ్ 'గ్రామీణ్ మహోత్సవ్' క్యాంపెయిన్

**న్యూఢిల్లీ :**

ప్రముఖ ఆటోమొబైల్ కంపెనీ హ్యుందాయ్ మోటార్ ఇండియా కొత్తగా 'గ్రామీణ్ మహోత్సవ్' క్యాంపెయిన్‌ను ప్రారంభించినట్లు తెలిపింది. గ్రామీణ ప్రాంతాల్లో తమ కార్యకలాపాలను మరింత విస్తృతం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపింది. గ్రామీణ మహోత్సవ్‌లో భాగంగా 16 ప్రదేశాల్లో తమ ఉత్పత్తి ప్రదర్శనలు, నుక్కడ్ నాటకం, లైవ్ మ్యూజిక్, జానపద నృత్యం, ప్రాంతీయ ప్రతిభా ప్రదర్శనలను చేపట్టనున్నట్లు ఆ కంపెనీ సిఒఒ తరుణ్ గార్గ్ పేర్కొన్నారు. గతేడాది తాము గ్రామీణ ప్రాంతాల్లో 1.15 లక్షల యూనిట్ల అమ్మకాలు చేశామన్నారు.



www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక

బిజినెస్..

## మహిళల కోసం 'హెల్త్ పవర్' బీమా ప్లాన్

### ఫ్యూచర్ జనరాలి ఆవిష్కరణ





**న్యూఢిల్లీ :**

వివిధ దశలలో మహిళల వైద్య అవసరాలను తీర్చడానికి ఫ్యూచర్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ 'హెల్త్ పవర్' పేరుతో కొత్త పాలసీని ఆవిష్కరించినట్లు తెలిపింది. క్యాన్సర్, యుక్తవయస్సు, మెనోపాజ్ సంబంధిత రుగ్మతలు తదితర సమగ్ర ఆరోగ్య బీమా ప్లాన్ అని పేర్కొంది. అండాల నిల్వ, మూలకణాల నిల్వ, నవజాత శిశువు లోపానికి లంప్సమ్ ప్రయోజనం, నర్సింగ్ కేర్, సీనియర్ కేర్, ఎముకలను బలోపేతం చేసే ఇంజెక్షన్లు, జాయింట్ ఇంజెక్షన్లు, గర్భధారణ కవర్‌తో సహా అనేక మెరుగుపర్చబడిన మెటర్నిటీ ప్రయోజనాలు ఇందులో ఉన్నాయని ఫ్యూచర్ జెనరాలి ఇండియా ఇన్సూరెన్స్ ఎండి, సిఇఒ అనూప్ రా పేర్కొన్నారు.

## స్టాక్ మార్కెట్లకు ఉపశమనం

**ముంబయి :**

వరుసగా నాలుగు రోజులు నష్టాల్లో సాగిన దేశీయ స్టాక్ మార్కెట్లకు శుక్రవారం స్వల్ప ఉపశమనం లభించింది. ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య నెలకొన్న ఆందోళన వాతావరణం వల్ల గత కొన్ని రోజులుగా స్టాక్ మార్కెట్లు ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. కాగా.. వారంతం సెషన్‌లో కొనుగోళ్ల మద్దతు లభించింది. దీంతో బిఎస్ఇ సెన్సెక్స్ 599 పాయింట్లు పెరిగి 73,088 వద్ద ముగిసింది. ఎన్‌ఎస్ఇ నిఫ్టీ 151 పాయింట్లు రాణించి 22,147 వద్ద నమోదయ్యింది. సెన్సెక్స్‌లో బజాజ్ ఫైనాన్స్, మహీంద్రా అండ్ మహీ ంద్రా, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, జెఎస్‌డబ్ల్యు స్టీల్, మారుతీ సుజుకి సూచీలు అధికంగా లాభపడిన వాటిలో ముందు వరసలో ఉన్నాయి.



# కాంగ్రెస్ పార్టీలో చేరిన ఇతర పార్టీల నాయకులు



**చేర్యాల(కొమురవెల్లి)ఏప్రిల్ 20 అక్షిత ప్రతినిధి:**

కొమురవెల్లి మండలంలోని ఐనాపూర్, పోసానిపల్లి గ్రామాల నుంచి జనగాం డిసిసి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి భవానీ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం కాంగ్రెస్ పార్టీ చేరిన కురుమ సంఘం సభ్యులు, ఐనాపూర్ మాజీ సర్పంచ్ మెరుగు శ్రీనివాస్, మరియు ఇతర పార్టీల నాయకులు. ఈ కార్యక్రమంలో కొమురవెల్లి మండల అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాస్, ఎంపిటిసి లింగంపల్లి కనకరాజు, లెనిన్ నగర్ సానాది భాస్కర్, ఐనాపూర్ మాజీ సర్పంచ్ చెరుకు రమణారెడ్డి, నాయకులు జనగాం శ్రీకాంత్, జంగని రవి, చింతల రమేష్, శ్రీనాథ్ రెడ్డి, మోహన్ రెడ్డి ,ఏర్పుల రాజు, లింగంపల్లి సుధాకర్,పుట్ట రమేష్, ప్రభాకర్, గణేష్, గుండా మహేష్, గణేష్,వీరేష్ మరియు పి ఆగంరెడ్డి, ఆడెపు చంద్రయ్య, పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబ సభ్యుల్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు




**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

కోలన్ పల్లి గ్రామానికి చెందిన వంగాల యాకయ్య కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మరణించగా శనివారం రోజు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మృతుని చిత్రపటానికి నివాళు లర్పించి వారి కుమారుడు వంగాల రాజు మరియు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ హమ్య నాయక్ మండల అధ్యక్షులు ఈదులక%శీ%టి రవీందర్ రెడ్డి పాలకుర్తి సోమనాథ ఆలయ చైర్మన్ కృష్ణమాచార్యులుమాదటి సుదర్శన్ రెడ్డి గజ్జి వెంకన్న జక్కుల సారంగం ఆరూరి సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి...



## డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని, డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి...కార్యకర్తలను కోరారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా జనగాం మండల కమిటీ, గ్రామ శాఖ కమిటీ అలాగే ముఖ్య నాయకుల సమావేశం జనగామ మండల అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, అధ్యక్షతన జరుగగా ముఖ్య అతిధి గా, డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, అసెంబ్లీ కోర్డినేటర్ భవానిరెడ్డి.. చౌటుప్పల్ ఎంపీపీ వెంకటరెడ్డలు... హాజరై ఎంపీ ఎన్నికలో అనుసరించవలిసిన నియమాలు, బూత్ స్థాయి లో ఓటింగ్ ని ఎక్కువ జరిగేలా చూడాలని, చామల కిరణ్ కుమార్ రెడ్డి ని భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి, మండల్ ప్రధాన కార్యదర్శి గాజే అనిల్ ముదిరాజ్, జిల్లామహిళా అధ్యక్షురాలు బడికే ఇందిరా, పిఎసిఎస్ చైర్మన్ నిమ్మతి మహేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు సర్వల నర్సింగరావ్, సుంకరి శ్రీనివాస్ రెడ్డి, బిఎసిఎస్ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి, సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ దూడల సిద్దయ్యగౌడ్, గణిపాక మహేందర్, మహిళా మండల్ అధ్యక్షురాలు కాముని జయ, కైదాపురం మహేందర్ రెడ్డి, అంబాల ఆంజనేయులు, గొలుసుల దుర్గేష్, సంకటి యాదగిరి, శివరాత్రి కుమార్,బడిక కిష్టయ్య,బండ వెంకటేష్, కట్ట కృష్ణ, తాండ్ర రాములు, తదితరులు పాల్గొన్నారు.

# నీటి ఎద్దడి నివారణకు చర్యలు





**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి:**

గ్రామీణ ప్రాంతాల్లో నీటి ఎద్దడి నివారణకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని అధికారులను జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహక అధికారి ఎన్. ప్రేంకరణ్ రెడ్డి కోరారు. శనివారం మండల పరిషత్ ఆవరణలోని రైతువేదికలో తాగు తదితర పనులపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ మిషన్ భగీరథ ద్వారా తాగు నీరందించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ బోర్లు ఎండి పోతే వ్యవసాయ బోరు బావుల నుండి నీరు తీసుకోవాలని ట్యాంకర్లతో సరఫరా చేయాలని కోరారు. ఎస్డిఎఫ్, ఏసీడిపి, మండల్, గ్రామపంచాయతీల 15వ ఆర్థిక సంఘం కింద వచ్చిన నిధులను నీటి ఎద్దడి నివారణకు వినియోగించాలని కోరారు. మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద కనీసం 150 రూపాయలకు తగ్గకుండా వేతనం చెల్లించాలని, మరింత మందికి జాబ్ కార్డు ఇవ్వాలని, నాగార్జునసాగర్ ఎడమ కాల్వ ఆయకట్టులో వ్యవసాయ కూలీలకు పని కల్పించాలని కోరారు. అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం కింద పనులను వేగవంతం చేయాలని కోరారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో యూనిఫామ్ దుస్తులు సిద్ధం చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి నవీన్, ఉపాధి హామీ పథకం జిల్లా అధికారి, అదనపు డిఆర్డీఓ సెర్ప్, క్లస్టర్ ఎపిడి, మిర్యాలగూడ, వేములపల్లి ఎంపిడిఓలు ఎం. శేషగిరిశర్మ, శారదదేవి, ఎంపీఓలు పద్మ, ఎంఇఒ ఎం. బాలాజీనాయక్, ఆర్డబ్లుఎస్, పిఆర్ ఎఇఇలు మౌనిక, ఆదినారాయణ, ఉపాధి హామీ పథకం సిబ్బంది, గ్రామపంచాయతీ కార్యదర్శులు, సెర్ప్ సిబ్బంది పాల్గొన్నారు.

# 24న మిర్యాలగూడలో కేసీఆర్ రోడ్డు షో





**గులాబీ శ్రేణులు విజయవంతం చేయాలి**

**పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటాలి**

**నల్లగొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కృష్ణా రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి**

**నల్లమోతు భాస్కర్ రావు**

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అభ్యర్థి కంచర్ల కృష్ణా రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని మిర్యాలగూడ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో...రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ సృష్టిస్తున్న అరాచకాలను, రేవంత్ సర్కార్ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజాక్షేత్రంలో ఎండగట్టాలని కేసీఆర్ కంకణబద్ధుడై ముందుకెళ్తున్నారు. దీనిలో భాగంగా ఈనెల 24న బీఆర్ఎస్ చీఫ్, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలోని నియోజకవర్గాల్లో పర్యటించనున్నారు. కేసీఆర్ శ్రీకారం చుట్టనున్న రోడ్డు షో మిర్యాలగూడ నియోజకవర్గం నుంచి ప్రారంభం కానుంది. ఈనేపథ్యంలో మిర్యాలగూడ పట్టణంలోని రెడ్డి కాలనీలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో దామరచర్ల, అడవిదేవులపల్లి మండలాల ముఖ్య నాయకులతో, కార్యకర్తలతో భాస్కర్ రావు సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అభ్యర్థి కృష్ణా రెడ్డి గెలుపే లక్ష్యంగా బీఆర్ఎస్ శ్రేణులు క్రమశిక్షణ, నిబద్ధత, అంకితభావంతో పని చేయాలని సూచించారు. అదే విధంగా కేసీఆర్ రోడ్డు షో ను విజయవంతం చేయాలని సూచించారు. ఈ మేరకు పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో దామరచర్ల జడ్పీటీసీ అంగోతు లలిత హాతీరాం, డీసీఎంఎస్ జిల్లా చైర్మన్ దుర్గంపూడి నారాయణ రెడ్డి, అడవిదేవులపల్లి ఎంపీపీ బాలాజీ నాయక్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బైరం సంపత్, మాజీ వైస్ చైర్మన్ కుందూరు వీరకోటి రెడ్డి, నాయకులు జొన్నలగడ్డ రంగారెడ్డి, పడిగపాటి పెదకోటి రెడ్డి, కొత్త మర్రెడ్డి, భీమా నాయక్, కుర్ర శ్రీను నాయక్, వీర నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# టీఎన్జీఓ ఉపాధ్యక్షుడు మౌలానా గుండెపోటుతో మృతి





## ఎమ్మెల్యే బిఎల్ఆర్, నేతల సంతాపం

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ టీఎన్జీఓస్ (ఎన్ఎస్పీ)యూనిట్ ఉపాధ్యక్షులు షేక్ మౌలానా (48)శనివారం తెల్లవారుజామున గుండెపోటుతో మరణించారు. ప్రస్తుతం ఆయన మిర్యాలగూడ నీటిపారుదలశాఖ డివిజన్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్నారు.టీఎన్జీఓస్ ఉద్యోగుల సమస్యలపై క్రియాశీలకంగా పని చేశారు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఆయన పార్థివదేహాన్ని స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, ఇఇ లక్ష్మణ్, ఏఇ అహ్మదుల్లా, టీఎన్జీఓస్ నాయకులు లక్ష్మణ్ చంద్రరెడ్డి, ఎండి ముబీన్, టీ.సైదులు గంగపుత్ర, జానీపాషా, నుశ్రత్ అలీ, ఆంజనేయులు, సుప్రింటెండెంట్ వెంకటరమయ్య, అజీముద్దీన్, కౌన్సిలర్ ఇలియాజ్ లు నివాళులర్పించారు. మాగ్రిబ్ నమాజ్ అనంతరం అంత్యక్రియలు నిర్వహించారు.

# బారాస నుండి కాంగ్రెస్ లో చేరికలు



**చేర్యాల,ఏప్రిల్ 20 అక్షిత ప్రతినిధి:**

జనగామ డిసిసి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం చేర్యాల పట్టణానికి చెందిన పలువురు నాయకులు బారాస పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. వారిలో బిఆర్ఎస్ పార్టీ చేర్యాల పట్టణ సోషల్ మీడియా ఇంచార్జి మల్లిగారి నర్సింలు, మల్లిగారి సంతోష్, మాజీ మార్కెట్ డైరెక్టర్ జిల్లా రాజేశం, పిల్లి రవి, పిల్లి లావణ్య, ఎర్రగుంట్ల ప్రభాకర్, ఉట్లపల్లి లక్ష్మయ్య, ఉట్లపల్లి చిన్న నర్సయ్య తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పి ఆగం రెడ్డి, తడక లింగం, ఆడెపు చంద్రయ్య, దాసరి శ్రీకాంత్, మరియు కౌన్సిలర్లు ఆడెపు నరేందర్, సంజీవులు, దాసరి కళావతి తదితరులు పాల్గొన్నారు.

# టెక్కలిలో ఆసక్తికర రాజకీయం

## భర్త దువ్వాడ శ్రీనివాస్‌కు పోటీగా భార్య

## ఇండిపెండెంట్‌గా నిలబడతానని ప్రకటన

**శ్రీకాకుళం, అక్షిత ప్రతినిధి :**

ఏపీలో ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ నామినేషన్లు, ప్రచారాలు, విమర్శలు, ప్రతి విమర్శలతో పొలిటికల్ హీట్ నెలకొంటోంది. అయితే, శ్రీకాకుళం జిల్లా రాజకీయం మరింత ఆసక్తికరంగా మారింది. టెక్కలి అసెంబ్లీ నియోజకవర్గంలో వైసీపీ తరఫున దువ్వాడ శ్రీనివాస్ బరిలో నిలవగా.. ఆయన భార్య దువ్వాడ వాణి సంచలన ప్రకటన చేశారు. జడ్పీటీసీ సభ్యురాలిగా ఉన్న ఆమె తాను టెక్కలి నుంచి స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలుస్తానని ప్రకటించారు. ఈ నెల 22న నామినేషన్ వేయబోతున్నట్లు ఆమె అనుచరుల దగ్గర ప్రస్తావించడం చర్చనీయాంశంగా మారింది. అయితే, దువ్వాడ వాణి ప్రకటనపై ఆమె భర్త దువ్వాడ శ్రీనివాస్ స్పందించారు. 'వాణి నా భార్య.. ప్రజాస్వామ్యంలో ఎవరికైనా నామినేషన్ వేసే, పోటీ చేసే అధికారం, హక్కు ఉంది. కాదని చెప్పే అర్హత ఎవరికీ లేదు. ఏం చేస్తాం. కలియుగ ప్రభావం. సొంత అన్నదమ్ములు, కుటుంబం తిరగబడవచ్చు. కానీ ప్రజాస్వామ్యంలో ప్రజలే న్యాయ నిర్ణేతలు. అయితే, ఆమె నామినేషన్ వేయరనే నేను అనుకుంటున్నాను.' అని దువ్వాడ శ్రీనివాస్ పేర్కొన్నారు. తాను రాత్రికి రాత్రే రెడీమేడ్ గా తయారైన నాయకుడిని కాదని.. తనది పాతికేళ్ల రాజకీయ జీవితం అని స్పష్టం చేశారు. టెక్కలి నియోజకవర్గాన్ని వైసీపీ అన్ని విధాలుగా అభివృద్ధి చేసిందని.. టీడీపీ నాయకులు ఇక్కడ ఏం అభివృద్ధి చేశారో చెప్పాలని నిలదీశారు. ఐదేళ్ల కాలంలో సీఎం జగన్ ఇంటింటికీ సంక్షేమం అందించడం సహా రాష్టాన్ని అభివృద్ధి చేశారని అన్నారు. ఈసారి టెక్కలి 25 వేల ఓట్ల మెజార్టీతో గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. దువ్వాడ వాణిని గతేడాది మేలో టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్తగా నియమించారు. ఎన్నికలు సమీపిస్తుండడంతో వైసీపీ రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల నియోజకవర్గ ఇంఛార్జీలను మార్పు చేసింది. ఈ క్రమంలో దువ్వాడ వాణిని మార్చి దువ్వాడ శ్రీనివాస్ కు టికెట్ కేటాయించారు సీఎం జగన్. దీంతో తనను ఇంఛార్జీగా నియమించినా టిక్కెట్ ఖరారు చేయకపోవడంతో దువ్వాడ వాణి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ గెలుపునకు సహకరించాలని, ప్రచారంలో పాల్గొనాలని పార్టీ పెద్దలు సూచించినా ఆమె అంగీకరించలేదు. మరోవైపు, దువ్వాడ వాణి టెక్కలి బరిలో ఉంటే దువ్వాడ గెలుపు కష్టంగా మారుతుందన్న చర్చ కూడా నడుస్తోంది. దువ్వాడ వాణి ప్రస్తుతం టెక్కలి జెడ్పీటీసీ సభ్యులుగా ఉన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆమె టెక్కలి నుంచి జెడ్పీటీసీగా గెలుపొందారు. ఆమె కాంగ్రెస్ హయాంలోనూ టెక్కలి జెడ్పీటీసీ సభ్యులుగా పని చేశారు. 2004లో కాంగ్రెస్ తరఫున హరిశ్చంద్రపురం నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేశారు. ఆమె భర్త దువ్వాడ శ్రీనివాస్ పోటీ చేసిన ప్రతి ఎన్నికల ప్రచారంలోనూ కీలకపాత్ర పోషించారు. వాణి తండ్రి సంపతిరావు రాఘవరావు కూడా 1985, 1994, 1996 ఎన్నికల్లో హరిశ్చంద్రపురం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేశారు.

# చంద్రబాబుకు పుట్టినరోజు శుభాకాంక్షలు

## ట్విట్టర్ వేదికగా విషెస్ చెప్పిన ప్రధాని మోడీ

## పాలనాపరమైన అనుభవజ్ఞుడని పవన్ కితాబు



**అమరావతి, అక్షిత ప్రతినిధి :**

టీడీపీ అధినేత చంద్రబాబు 75వ జన్మదినం సందర్భంగా నెట్టింట శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. సామాన్యులే కాకుండా పెద్ద ఎత్తున రాజకీయ ప్రముఖులు సైతం చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. చంద్రబాబుకు ప్రధాని నరేంద్ర మోదీ ట్విటర్ వేదికగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. చంద్రబాబు ఒక అనుభవజ్ఞుడైన నాయకుడని.. ఆయన నిత్యం ఏపీ సర్వతోముఖాభివృద్ధికి పాటు పడుతుంటారని మోదీ కొనియాడారు. ప్రజల సేవలో ఆయన దీర్ఘాయుష్షుతో ఆరోగ్యంగా జీవించాలని ప్రార్థిస్తున్నానని మోదీ తెలిపారు. ఇక తెలుగు రాష్ట్రాల్లో చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు మిన్నంటాయి. ఎక్కడికక్కడ ఆయన అభిమానులు, పార్టీ నేతలు, కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. కొందరు సైకిల్ ర్యాలీ చేస్తుంటే మరికొందరు అన్నదానం వంటివి చేసి తమ అభిమానాన్ని చాటుకుంటున్నారు. మరోవైపు సోషల్ మీడియాలో ఆయనకు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ప్రపంచంలోని నలుమూలల నుంచి అభిమానులు ట్విటర్ వేదికగా చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. దీంతో బాబు హ్యాష్ ట్యాగ్ ట్విటర్ ట్రెండింగ్‌లో ఉంది. టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు 75వ పుట్టినరోజు.సందర్భంగా ఆయనకు పెద్ద ఎత్తున అభిమానులు, టీడీపీ నేతలు, కార్యకర్తలతో పాటు రాజకీయ ప్రముఖులంతా శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ సైతం చంద్రబాబుకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్.. చంద్రబాబు గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాజకీయంగా, పరిపాలనాపరంగా అనుభవజ్ఞులైన చంద్రబాబు గారు నిరంతరం రాష్ట్రం గురించే ఆలోచన చేస్తారన్నారు. రాజకీయ ఒత్తిళ్ళు, వేధింపులు ఎన్ని ఎదురైనా ధృడ చిత్తంతో చంద్రబాబు ఎదుర్కొంటారని పవన్ కల్యాణ్ అన్నారు. వైసీపీ సర్కార్ బనాయించిన కేసులతో కారాగారంలో ఉన్నప్పుడూ కూడా ఆయన మనో నిబ్బరం కోల్పోలేదని పేర్కొన్నారు. పరిపాలనా పటిమతో రాష్ట్ర అభివృద్ధి కోసం దూరదృష్టితో ఆలోచన చేసే నాయకుడు చంద్రబాబు అని కొనియాడారు. ఆయనకు సంపూర్ణ ఆయురారోగ్యాలు, సంతోషాలు అందించాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నానని పవన్ కల్యాణ్ తెలిపారు.



# ఎంపి అభ్యర్థులు అంతా కోటీశ్వరులే

## కొందరేమో ఇల్లు వాహనం లేదని వెల్లడి

## అఫిడవిల్ల సమర్పణలో ఆస్తుల వివరాలు ప్రకటన

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఎన్నికల అఫిడవిట్లలో అభ్యర్థుల ఆస్తులు, అప్పుల లెక్కలు చూపాల్సి ఉంటుంది. దీంతో ప్రతి ఒక్కరూ అఫిడవిట్లను దాఖలు చేశారు. లోక్‌సభ ఎన్నికలకు ఇప్పటిదాకా నామినేషన్లు దాఖలు చేసిన ప్రధాన పార్టీల అభ్యర్థుల్లో దాదాపు అందరూ కోటీశ్వరులే ఉన్నారు. నామినేషన్లతో పాటు వారు సమర్పించిన ఎన్నికల అఫిడవిట్లు ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. రూ.కోట్ల విలువైన స్థిర, చర ఆస్తులు కలిగిన అభ్యర్థులు కొందరు తమకు సొంతిళ్లు, వాహనాలు లేవని పేర్కొనడం గమనార్హం.ఎంఐఎం అధ్యక్షుడు, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీకి ఆయన సతీమణి రూ.1.20 కోట్లు బాకీ ఉన్నారు. రూ.18.89 కోట్ల విలువైన స్థిరచరాస్తులు కలిగిన ఒవైసీ లోక్‌సభ ఇచ్చే వేతనంతోనే జీవనం సాగిస్తున్నారు. ఎంఐఎం తరఫున హైదరాబాద్ ఎంపీగా నామినేషన్ దాఖలు చేసిన అసదుద్దీన్ తన ఆస్తులు, అప్పులు, క్రిమినల్ కేసుల వివరాలను ఎన్నికల అఫిడవిట్లో పేర్కొన్నారు. దాని ప్రకారం.. ప్రస్తుతం శాస్త్రిపురం మైలార్‌దేవ్‌పల్లిలోని తమ నివాసం మొత్తం విస్తీర్ణం 1,30,680 ఎస్‌ఎఫ్‌టి ఉండగా, ఇందులో 36,250 భవన నిర్మాణం ఉందని తెలిపారు. ఇందులో తనకు 3/4, భార్యకు నాలుగోవంతు వాటా ఉందన్నారు. 36,250 ఎస్ఎఫ్‌టీలో చేపట్టిన భవన నిర్మాణ ఖర్చులో తన భార్య వాటా కింద తనకు రూ.1.20 కోట్లు బాకీ ఉందన్నారు. హైదరాబాద్‌లోని మిస్రీగంజ్‌లో 3843 ఎస్‌ఎ?ఫటి స్థలంలో మరో నివాసం ఉందన్నారు. ఈ భవనాన్ని రూ.2.04 కోట్లకు కొనుగోలు చేయగా ప్రస్తుత విలువ దాదాపు రూ.19.65 కోట్లు ఉందని తెలిపారు. మొత్తం రూ. 2.88 కోట్ల విలువైన చరాస్తులు, రూ.16.01 కోట్ల స్థిరాస్తులు కలిపి మొత్తం రూ.18.89 కోట్ల విలువైన ఆస్తులు ఉన్నాయని తెలిపారు. తన పేరున రూ.4.30 కోట్లు, భార్య పేరుతో రూ. 2.75 కోట్ల చొప్పున మొత్తం రూ.7.05 కోట్ల అప్పులున్నాయన్నారు. లోక్‌సభ ఇచ్చే వేతనమే తన జీవనాధారమని పేర్కొన్నారు. తన వద్ద రూ.2లక్షలు, తన భార్య వద్ద రూ. 50వేలు నగదు ఉండగా.. మూడు బ్యాంకుల్లో కలిపి రూ.1.56 కోట్లు, తన భార్య పేరున ఒక బ్యాంకులో రూ.1.30 లక్షలున్నాయని ప్రకటించారు. తనతోపాటు కుటుంబసభ్యుల పేరిట ఎలాంటి వాహనాలు లేవని తెలిపారు. భార్య పేరిట రూ. 14.41 లక్షల విలువైన 20 తులాల బంగారం ఉందని వెల్లడించారు. ఇక, ఉత్తరప్రదేశ్, బిహార్, మహారాష్ట్ర, హైదరాబాద్‌లో తనపై మొత్తం 5 క్రిమినల్ కేసులు నమోదయ్యాయని ప్రకటించారు., ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోదరావు దంపతుల వద్ద సుమారు ఏడు కిలోల బంగారం ఉంది. వినోదరావు దాఖలు చేసిన అఫిడవిట్ ప్రకారం.. ఆ దంపతులకు రూ.16.23 కోట్ల విలువైన ఆస్తులు ఉన్నాయి. ఇందులో వినోదరావు పేరిట రూ.11.65 కోట్ల విలువైన ఆస్తులు ఉన్నాయి. ఇందులోని రూ.7.04 కోట్ల చరాస్తుల్లో రూ.1.90 కోట్లు విలువ చేసే మూడున్నర కిలోల బంగారం, రూ.1.82 లక్షల విలువైన 32.700 గ్రాముల వెండి ఉన్నాయి. వినోదరావు సతీమణి పేరిట రూ.1.92 కోట్లు విలువ చేసే 3.261 కిలోల బంగారం, రూ.19.66 లక్షల విలువైన 29.800 గ్రాముల వెండి ఉన్నాయి. వినోదరావు పేరిట రూ.3.42లక్షల అప్పులు ఉన్నాయి. నాగర్‌కర్నూల్ బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ తన కుటుంబానికి రూ.1.41 కోట్లు ఆస్తులు ఉన్నట్లు పేర్కొన్నారు. అలాగే తన మీద 3 ఎఫ్ఐఆర్‌లు ఉన్నట్లు తెలిపారు. రూ.16500 నగదు మాత్రమే ఉన్నట్లు చెప్పారు. తనతోపాటు తన కుటుంబంలో ఎవరికీ సొంత వాహనాలు లేవని పేర్కొన్నారు.మహబూబ్‌నగర్ కాంగ్రెస్ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డికి సొంతిల్లు లేదు. తన కుటుంబానికి రూ.3,31,71,049 ఆస్తులు ఉన్నాయని ఆయన ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్నారు. తన పేరిట రూ.71,28,903 లక్షల చరాస్తులు, రూ.35 లక్షల స్థిరాస్తులు ఉన్నట్లు పేర్కొనగా, తన భార్య ఆశ్లేషారెడ్డి పేరిట రూ.1,90,42,146 చరాస్థులు, రూ.35ల క్షల విలువ చేసే స్థిరాస్థులు ఉన్నట్లు తెలిపారు. వంశీకి సంబంధించి రూ.15.92 లక్షలు విలువ చేసే 240 గ్రాముల బంగారు, తన భార్యపై రూ.99.54 లక్షలు విలువ చేసే 1500గ్రాముల నగలు, రూ.75 లక్షలు విలువ చేసే వజ్రాల నగలు ఉన్నట్లు పేర్కొన్నారు. తన స్వగ్రామం అప్పారెడ్డిపల్లిలో 5 ఎకరాలు, తన భార్య పేరిట మరో 5 ఎకరాల భూమి ఉన్నదని వెల్లడించారు. తనకు ఒక ఫార్చునర్ కారు, రూ. 20.76 లక్షల కారు లోను ఉందని వెల్లడించారు. భువనగిరి బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ తన కుటుంబానికి రూ.46,99,78,409 ఆస్తులు ఉన్నాయని ఎన్నికల ఆఫిడవిట్‌లో ఆయన పేర్కొన్నారు. ఆయన పేరున స్థిర, చరాస్థులు మొత్తం రూ.35,03,18,818, ఆయన భార్య అనిత పేరు మీద రూ.11,96,59,593 ఉన్నాయని తెలిపారు. తనకు రూ.1,28,17,844 అప్పు ఉండగా, భార్యకు రూ.1,93,83,212 అప్పులున్నాయని చెప్పారు. పెద్దపల్లి పార్లమెంట్ స్థానానికి కాంగ్రెస్ తరఫున నామినేషన్ వేసిన గడ్డం వంశీకృష్ణ కోటీశ్వరుడే కానీ ఆయనకు సొంత కారు లేదు. వంశీకృష్ణ సమర్పించిన అఫిడవిట్ ప్రకారం ఆయనకు రూ.21,59.73,094 స్థిర, చరాస్తులు ఉన్నాయి. స్థిర ఆస్తుల విలువ రూ.4,17,05,497 కాగా, ఆయన భార్య పేరిట రూ.52,03,178 విలువైన ఆస్తులు ఉన్నాయి. అలాగే రూ.6.83 కోట్ల విలువైన రుణాలు ఉన్నాయి. వంశీకృష్ణ పేరిట రూ.17,42,67,687 విలువైన చరాస్తులు ఉన్నాయి. ఆయనపై ఎలాంటి కేసులు లేవు. పెద్దపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ తనకు రూ.1,30,34,911 విలువైన స్థిర, చరాస్తులు ఉన్నాయని అఫిడవిట్‌లో పేర్కొన్నారు. తన పేరిట రూ.40 లక్షలు, భార్య పేరిట కోటి 23 లక్షల స్థిర ఆస్తులు ఉన్నాయని తెలిపారు. ఆయన పేరిట రూ.90,34,911, భార్య పేరిట రూ.2,69,25,849 విలువైన చరాస్తులు ఉన్నట్లు పేర్కొన్నారు. తన వద్ద రూ.20 వేలు, భార్య వద్ద రూ.15 వేలు నగదు ఉందన్నారు. తనకు రెండు ఇన్నోవా వాహనాలు, భార్యకు ఒక బొలేరో వాహనం ఉన్నాయని, తనపై ఎలాంటి కేసుల్లేవని పేర్కొన్నారు. తనకు రూ.28,75,465, భార్య పేరిట రూ.1,74,81,512 అప్పులు ఉన్నాయని ఈశ్వర్ వెల్లడించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఆ పార్టీ సికింద్రాబాద్ అభ్యర్థి కిషన్‌రెడ్డి తమ దంపతులకు రూ.4,53,55,087 విలువైన ఆస్తులు ఉన్నాయని ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్నారు. తన వద్ద రూ.70 వేలు, భార్య వద్ద రూ.25 వేలు నగదు ఉన్నదని తెలిపారు. అలాగే తమ కుమార్తె వద్ద రూ.15 వేలు, కొడుకు వద్ద రూ.10 వేలు ఉన్నట్లు చూపించారు. తన పేరిట వేర్వేరు బ్యాంకు ఖాతాల్లో కలిపి రూ.18.71 లక్షలు ఉన్నాయని, భార్య కావ్య పేరిట రూ.2.38 లక్షలు ఉన్నట్లు చూపించారు. భార్య పేరు మీద 1.63 కోట్ల అప్పు ఉన్నట్లు తెలిపారు. తనపై ఎలాంటి క్రిమినల్ కేసులు లేవని అఫిడవిట్‌లో వివరించారు. నిజామాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు రూ.3,85,90,017 విలువైన స్థిర, చరాస్తులు ఉన్నట్లు అఫిడవిట్‌లో తెలిపారు. చీమన్‌పల్లిలో 25 ఎకరాల భూమి, భార్య పేరు మీద 6 ఎకరాల 21 గుంట భూమి ఉన్నట్లు పేర్కొన్నారు. నిజామాబాద్‌లో ఒక ఇల్లు, రాజేంద్రనగర్‌లో 500 గజాలు, కొండాపూర్‌లో 100 గజాలు, జక్రాన్‌పల్లిలో 6 ఎకరాల 20 గుంటల భూమి, బీబీపూర్‌లో 3 ఎకరాల భూమి ఉన్నట్లు పేర్కొన్నారు. సికింద్రాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్‌కు రూ.2.69 కోట్లు, భార్య స్వరూప పేరిట రూ.92.90 లక్షల విలువైన చరాస్తులున్నాయి. తనకు 600 గ్రాములు, సతీమణికి 750 గ్రాముల బంగారం, 17 కిలోల వెండి ఉన్నట్టు అఫిడవిట్‌లో పేర్కొన్నారు. అలాగే, తన పేరిట స్థిరాస్తులు లేవని చూపిన ఆయన భార్య పేరిట వివిధ ప్రాంతాల్లో రూ.93.96 లక్షల విలువైన భవనాలు ఉన్నట్టు పేర్కొన్నారు. రూ.97 లక్షల విలువైన వోల్వో కారు, రూ.21.03 లక్షల స్కార్పియో, భార్య పేరిట రూ.20.16 లక్షల హ్యూండయ్ వెర్నా కారు, రూ.50 లక్షల వాహన రుణం ఉన్నట్టు చూపారు.నిజామాబాద్ ఎంపీ బీజేపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్ తమకు రూ.97,53,52,312 విలువైన స్థిర,చరాస్తులు ఉన్నట్టు అఫిడవిట్‌లో ప్రకటించారు. చరాస్తుల విలువ రూ.47,71,90,312, స్థిరాస్తుల విలువ రూ.49,51,62,200గా చూపించారు. భార్య పేరిట రూ.12,11,70,114 విలువైన చరాస్తులు ఉన్నట్లు పేర్కొన్నారు. డిపెండెంట్ పేరు మీద రూ.24,97,647 ఉన్నట్లు తెలిపారు. తనకు రూ.19,17,38,918లు, భార్య పేరిట రూ.11,43,63,000 అప్పులు ఉన్నట్టు పేర్కొన్నారు. తన పేరిట ఓ ఫార్చ్యునర్ కారు, భార్యపేరు మీద ఇన్నోవా కారు ఉన్నట్లు తెలిపారు. 850 గ్రాముల బంగారం, రూ.92,89,000 విలువైన షేర్లు ఉన్నాయని వెల్లడించారు. జూబ్లీహిల్స్‌లోని కమర్షియల్ బిల్డింగ్‌లో 39,200 స్క్వేర్ ఫీట్ల ఎ÷-లాట్, నందిహిల్స్‌లో ఒక ఎ÷-లాట్ ఉన్నట్లు పేర్కొన్నారు. తనపై 22 కేసులు ఉన్నట్లు అఫిడవిట్‌లో తెలిపారు.మెదక్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి రఘునందన్‌రావు తనకు రూ.21.07 కోట్లు విలువైన స్థిర, చరాస్తులు ఉన్నట్లు ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్నారు. ఇందులో స్థిరాస్తులు రూ.12.94 కోట్లు, చరాస్తులు రూ.9.13 కోట్లుగా చూపించారు. అలాగే, రూ.12.11 కోట్ల రుణాలున్నట్లు తెలిపారు. తన వద్ద రూ.2.5 లక్షలు నగదు ఉందని, బ్యాంకు ఖాతాల్లో రూ.5.2 కోట్లు ఉన్నాయని వెల్లడించారు. తమ కుటుంబానికి 46.25 ఎకరాల వ్యవసాయ, వ్యవసాయేతర భూములున్నాయని పేర్కొన్నారు. తన భార్య మంజులకు 14 తులాల బంగారు ఆభరణాలు ఉన్నాయని వివరించారు. మహబూబాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాంనాయక్ తనపై చెన్నైలో కిడ్నాప్ కేసు నమోదైందనిఅఫిడవిట్‌లో పేర్కొన్నారు. అలాగే, తన మీద చెక్ బౌన్స్ సహా ఆరు కేసులు ఉన్నట్లు తెలిపారు. మజీద్‌పూర్‌లో 2కోట్ల విలువ చేసే సాగుభూమి ఉందని, 2.45కోట్ల అప్పు ఉన్నట్లు పేర్కొన్నారు. బంజారా హిల్స్‌లో 50లక్షల విలువైన భవనం ఉందని తన భార్య పేరిట రూ.94,00,392 ఆస్తులున్నట్టు పేర్కొన్నారు.

# ఉరుములు, మెరుపులతో వర్షం



## జోరువానతో చల్లబడిన నగరం

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

కొన్ని రోజులుగా ఉక్కపోతతో అల్లాడిపోతున్న తెలంగాణ చల్లబడింది. శుక్రవారం సాయంత్రం నుంచి హైదరాబాద్‌తోపాటు తెలంగాణలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిశాయి. శనివారం ఉదయం హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో ఓ మోసతరు వర్షం కురిసింది. దాదాపు అరగంటపాటు అక్కడక్కడా పెద్ద జల్లులు పడ్డాయి. వారం రోజుల నుంచి చెబుతున్నట్టుగానే తెలంగాణలో ఉరుమురు మెరుపులతో కూడిన వర్షం కురుస్తూనే ఉంది. వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్ధిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాలో వర్షాలు కురుస్తున్నాయి. కొన్ని చోట్ల వడగళ్ల వాన కూడా పడుతోంది. ఉక్కబోతతో ఉక్కిరిబిక్కిరవుతున్న హైదరాబాద్ నగర వాసులకు కాస్త ఊరట లభించించింది. నగరంలోని పలుచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురుస్తున్నది. రాజేంద్రనగర్, తుర్కయంజాల్, కొత్తపేట, సరూర్‌నగర్, నాగోల్, చైతన్యపురి, చంపాపేట, సైదాబాద్, శంషాబాద్, ఆదిబట్ల, చార్మినార్, నాంపల్లి, మలక్‌పేట్, దిల్‌సుఖ్‌నగర్, వనస్థలిపురం, హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్, కాచిగూడ, ముషీరాబాద్, ఆర్టీసీ క్రాస్ రోడ్స్, అశోక్‌నగర్, బాగ్లింగంపల్లి, రాంనగర్, అడిక్‌మెట్, ఖైరతాబాద్, లక్డీకపూల్, తార్నాక, ఓయూ క్యాంపస్, హబ్సిగూడ, నాచారం, మల్లాపూర్, ఉప్పల్, నారాయణగూడ, హిమాయత్‌నగర్, లిబర్టీ, బషీర్‌బాగ్, లంగర్‌హౌస్, కార్వాన్, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, పంజాగుట్ట, మెహదీపట్నం, మాసబ్‌ట్యాంక్, మాదాపూర్, బడంగ్‌పేట, జల్‌పల్లిలో వర్షం కురుస్తున్నది. దీంతో నగరమంతా ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. ఆకాశం మేఘావృతమై ఉన్నది. శనివారం ఉదయం నుంచి చల్లని గాలులు వీస్తుండటంతో పొద్దున 7 గంటల నుంచే సూర్యుని సెగలతోపాటు వడగాల్పులతో సతమతమవుతున్న నగర ప్రజలు ఊపిరిపీల్చుకుంటున్నారు. కాగా, భానుడి భగభగలతో రాష్ట్రమంతా నిప్పుల కొలిమిని తలపిస్తున్నది. గరిష్ఠ ఉష్ణోగ్రతలు పెరిగాయి. వడగాలులు, ఉక్కపోతతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. శుక్రవారం రాష్ట్రంలోనే అత్యధికంగా మంచిర్యాలలో 45.2 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. రాష్ట్రంలోని నగరాలు, పట్టణాల్లో మధ్యాహ్నం వేళ రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి. కొన్ని ప్రాంతాల్లో కర్ఫ్యూ వాతావరణం కనిపించింది. రాష్ట్రంలో శుక్రవారం ఒక్కరోజే వడదెబ్బ సోకి ఐదుగురు వ్యక్తులు మృత్యువాత పడ్డారు. రాబోయే రోజుల్లో గరిష్ఠంగా 2 నుంచి 3 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉన్నదని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ నెల 22, 23 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా అకడకడా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని వాతావరణ శాఖ తెలిపింది. ఎండల నేపథ్యంలో మధ్యాహ్నం 12 నుంచి 3 గంటల మధ్య బయటకు వెళ్లొద్దని వైద్య, ఆరోగ్య శాఖ సూచించింది. తప్పక వెళ్లేవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. పిల్లలు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారు, గర్భిణులు చాలా జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com





# పొడవాటి జుట్టు..గడ్డంతో మహేశ్ బాబు

### టీమ్‌తో దుబాయ్ నుంచి తిరిగి వచ్చిన జక్కన్న

పొడవాటి జుట్టు, గడ్డంతో.. సూపర్ స్టార్ మహేష్ బాబు లేటెస్ట్ లుక్ చూసిన ఫ్యాన్స్ ఆనందానికి అవధులు లేవంటే నమ్మాలి. 'గుంటూరు కారం' తర్వాత మహేష్ బాబు చేస్తున్న సినిమా దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళితో ఉండబోతోన్న విషయం తెలిసిందే. ఎంబి29గా తెరకెక్కనున్న ఈ సినిమా ప్రీ ప్రొడక్షన్ పనుల నిమిత్తం దుబాయ్ వెళ్లిన టీమ్.. తిరిగి హైదరాబాద్ చేరుకుంది. దీనికి సంబంధించిన వీడియోలో మహేష్ బాబు లుక్ వైరలవుతోంది. పొడవాటి జుట్టు, గడ్డంతో.. సూపర్ స్టార్ మహేష్ బాబు లేటెస్ట్ లుక్ చూసిన ఫ్యాన్స్ ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. మహేష్ బాబు చేస్తున్న సినిమా దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళితో ఉండబోతోన్న విషయం తెలిసిందే. ఎస్ఎస్ ఎంబిగా గా తెరకెక్కనున్న ఈ సినిమాకు సంబంధించి టీమ్ కసరత్తులు మొదలయ్యాయి. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులను టీమ్ వేగవంతం చేసింది. ఈ ప్రీ ప్రొడక్షన్ పనుల నిమిత్తం రీసెంట్‌గా టీమ్ దుబాయ్ వెళ్లిన విషయం తెలిసిందే.

# ముళ్లపూడి డైరెక్షన్‌లో విశ్వక్‌సేన్

విశ్వక్‌సేన్ ప్రస్తుతం రవితేజ ముళ్లపూడి దర్శకత్వంలో విశ్వక్ సేన్ 10లో నటిస్తున్నాడు. ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. హై ఫోర్స్ ఇంజిన్ త్వరలోనే షురూ అవుతుంది. ఫన్ రైడ్ కోసం రెడీగా ఉండండి..అంటూ మేకర్స్ లాంఛ్ చేసిన పోస్టర్లు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఈ చిత్రాన్ని ఎస్ఆర్‌టీ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రామ్ తల్లూరి నిర్మిస్తున్నారు. మరోవైపు ఛల్ మోహన్ రంగ ఫేం కృష్ణ చైతన్య దర్శకత్వంలో విశ్వక్ సేన్ 11ప్రాజెక్ట్ గ్యాంగ్స్ ఆఫ్ గోదావరిలో నటిస్తున్నాడు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార సంస్థ బ్యానర్‌తో కలిసి ఫార్చ్యూన్ ఫోర్ బ్యానర్‌పై తెరకెక్కిస్తున్న ఈ ప్రాజెక్ట్‌లో నేహా శెట్టి, అంజలి ఫీ మేల్ లీడ్ రోల్స్ లో నటిస్తున్నారు.



# హర్రర్ కామెడీ జోనర్‌లో బాక్

పాపులర్ కోలీవుడ్ యాక్టర్ కమ్ డైరెక్టర్ సుందర్ సి స్వీయదర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమా అరణ్మనై 4 హర్రర్ కామెడీ జోనర్‌లో వస్తోన్న ఈ చిత్రం తెలుగులో బాక్ టైటిల్‌తో విడుదల కానుంది. కాగా మేకర్స్ ఏప్రిల్ 26న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్టు ఇప్పటికే ప్రకటించినా..విడుదల వాయిదా పడింది. ఈ మూవీ మే 3న థియేటర్లలో సందడి చేయనుంది. ఈ విషయాన్ని తెలియజేస్తూ మేకర్స్ కొత్త లుక్ షేర్ చేశారు. నయా లుక్‌లో చిరునవ్వుతో తమన్నా, షాకింగ్ లుక్‌లో రాశీఖన్నా, సుందర్ కనిపిస్తున్నారు. అరణ్మనై ఫ్రాంచైజీలో వస్తోన్న ఈ మూవీలో తమన్నా, రాశీఖన్నా ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. ఇప్పటికే మేకర్స్ సుందర్ సి, తమన్నా ఫస్ట్ లుక్ పోస్టర్లను లాంఛ్ చేసి తెలుగు ప్రమోషన్స్ కూడా మొదలుపెట్టారు. ఇటీవలే సుందర్ సీ, రాశీఖన్నా, తమన్నా, వెన్నెల కిశోర్, శ్రీనివాసరెడ్డి పాత్రలతో డిజైన్ చేసిన పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.



# శర్వానంద్ మనమే..మూవీ టీజర్ విడుదల

టాలీవుడ్‌లో ఉన్న మోస్ట్ ప్రామిసింగ్ నటులలో శర్వానంద్ ఒకడు. ఫీల్ గుడ్ జానర్ సినిమాలను ఎంచుకుంటూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. ఇక ఎక్కువగా ఫ్యామిలీ సెంటిమెంట్ సినిమాలతో అలరించే శర్వా.. చివరగా 'ఒకే ఒక జీవితం' అనే సినిమాతో మంచి విజయం అందుకున్నాడు. ఇక శర్వా ప్రస్తుతం శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వంలో మనమే అనే చిత్రంలో నటిస్తున్నాడు. ఈ మూవీలో కృతిశెట్టి హీరోయిన్ గా నటిస్తోంది. ఈ మూవీ నుంచి ఇప్పటికే టైటిల్ గ్లింప్స్ విడుదల చేయగా ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మూవీ నుంచి చిత్రయూనిట్ టీజర్ విడుదల చేసింది. ఈ టీజర్ గమనిస్తే.. లండన్ బ్యాక్ డ్రాప్‌లో రానున్నట్లు తెలుస్తుంది. అనుకోకుండా హీరో, హీరోయిన్ లైఫ్ లోకి ఒక బాబు వస్తే ఏం జరుగుతుంది? ఇంతకీ బాబుకు హీరోకు ఏదైన సంబంధం ఉందా? బాబు ప్లాష్ బ్యాక్ ఏంటి అనే స్టోరీతో ఈ టీజర్ సాగింది. ఇక టీజర్‌ను చూస్తుంటే డిఫెరెంట్ లవ్ స్టోరీ ను శ్రీరామ్ ఆదిత్య చూపించబోతున్నట్లు తెలుస్తోంది. పాపులర్ బ్యానర్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ తెరకెక్కిస్తోన్న ఈ సినిమా విడుదల తేదీని త్వరలోనే మేకర్స్ ప్రకటించనున్నారు. ఈ మూవీ నుంచి ఇప్పటికే టైటిల్ గ్లింప్స్ విడుదల చేయగా ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. అలాగే, టీజర్ లో లండన్ బ్రిడ్జ్, థేమ్స్ నదిని కూడా ఇందులో చూడొచ్చు.క్లీన్ అండ్ ఫ్యామిలీ ఎంట్టంల్గ÷నర్ టీజర్ చివరలో హీరోయిన్ కృతి శెట్టి పిల్లాడు ఏడుస్తుండు అంటూ హీరో మీద అరుస్తుంటే..ఇద్దరిలో ఒకరే ఏడవండి అంటూ శర్వా చెప్పే డైలాగ్ ఆకట్టుకుంటోంది.



# హ్యాపీడేస్..లీడర్ సీక్వెల్స్‌పై దృష్టి

ప్రేక్షకుల హృదయాలను హత్తుకునే కథలను తెరకెక్కించడంలో ముందుండే దర్శకుడు శేఖర్ కమ్ముల రూపొందించిన హిట్ సినిమాల్లో 'హ్యాపీడేస్' ఒకటి. 2007 అక్టోబరులో విడుదలైన ఈ చిత్రం ఏప్రిల్ 19న రీ రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా శేఖర్ మీడియాతో ముచ్చటించారు. 'హ్యాపీడేస్', 'లీడర్' సీక్వెల్స్‌పై స్పందించారు. ప్రస్తుతం తెరకెక్కిస్తున్న 'కుబేర' కబుర్లు చెప్పారు. ఎన్నిసార్లు చూసినా 'హ్యాపీడేస్' బోర్ కొట్టదు. ఎప్పుడూ తాజాగానే ఉంటుంది. దానికి సీక్వెల్ చేయాలని నాకూ అనిపించింది. కానీ, కథ కుదర్లేదు. 'లీడర్'కు కొనసాగింపు చిత్రం తెరకెక్కించాలనే ఆలోచన ఉంది. ఒకవేళ చేస్తే మళ్లీ రానాతోనే చేస్తా. సమయం పడుతుంది.

# హాట్ బ్యూటీ సన్నీ లియోన్..మందిర

బాలీవుడ్ హాట్ బ్యూటీ సన్నీ లియోన్‌కు టాలీవుడ్‌లో కూడా మంచి ఫాలోయింగ్ ఉంది. ఎప్పుడు తనదైన ఫోటో షూట్స్‌తోషేక్ చేసే పనిలో ఉంటుంది. అపుడప్పుడు కుర్రాళ్లను షాక్ కు గురి చేసేలా చేస్తోంది. అంతేకాకుండా..సన్నీ లియోన్ హిందీ,తెలుగు,తమిళ,మలయాళ,కన్నడ భాషల్లో మూవీస్, షోస్, ఐటెం సాంగ్స్ చేస్తూ బిజీగా ఉంది. తెలుగులో మంచు మనోజ్ కరెంట్ తీగ, రాజశేఖర్ గరుడవేగా, మంచు విష్ణు జిన్నా మూవీస్‌లో నటించింది. ఇదిలా ఉంటే..ప్రస్తుతం సన్నీ లియోన్ తెలుగులో ఓ సినిమా చేస్తోంది.తాజాగా ఈ సినిమాకి సంబంధించిన టైటిల్,ఫస్ట్‌లుక్ పోస్టర్‌ని రిలీజ్ చేశారు.ఈ మూవీకి 'మందిర'అనే టైటిల్ ఫిక్స్ చేశారు. ఇక పోస్టర్ విషయానికి వస్తే..తలపై కిరీటం ధరించి రాజుల కాలం వస్త్రాధారణలో మహారాణిగా సన్నీలియోన్ లుక్ ఆకట్టుకుంటోంది. అయితే సన్నీ మాత్రం నెగెటివ్ షేడ్ రోల్‌లో కనిపించబోతున్నట్లు పోస్టర్ చూస్తుంటే అర్ధమవుతోంది. ఈ సినిమాకు ఆర్ యువన్ దర్శకత్వం వహిస్తున్నాడు.





# రామన్నపేట లో చామల కిరణ్ కుమార్ రెడ్డి ఇంటింటి ప్రచారం







**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

రామన్నపేట మండలంలో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి , నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం శనివారం పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా రామన్నపేట మండల కేంద్రంలో ప్రచారాన్ని నిర్వహించి వ్యాపారస్తులను, వివిధ వృత్తిదారులను చేయి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, నాయకులు గంగుల వెంకటరాజి రెడ్డి,కునూరి సాయికుమార్ గౌడ్, పూస బాలకృష్ణ, మందడి రవీందర్ రెడ్డి,జెల్లా వెంకటేశం, జినుకుల ప్రభాకర్ , మేడి రవిచంద్ర,తిమ్మాపురం మహేందర్ రెడ్డి, గంగుల కృష్ణారెడ్డి, నల్ల వెంకట్ రెడ్డి,ఎండి జెమురుద్దీన్,కొండ బుచ్చిబాబు గౌడ్ , మనం చంద్రశేఖర్,గుత్తా నర్సింహారెడ్డి,రాయిని రమేష్, అకవరపు మధుబాబు,ఎర్ర శేఖర్, బత్తుల పరమేష్ ,గోదాసు పృథ్వీరాజ్, ఎండి అక్రమ్, కోట సుధాకర్, గోగు సత్తయ్య,సాల్వేర్ లింగం ,నోముల ప్రవీణ్, పలుగుల మల్లేశం, ఏటెల్లి పరమేష్, మోటె రమేష్, చుక్క శివకుమార్,పల్లపు రవి, గొలుసుల ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో వివిధ ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన....

### జిల్లా పౌరసరఫరాల అధికారి రోజా రాణి....





**జనగామ, అక్షిత ప్రతినిధి:**

శనివారం నాడు, జిల్లాలోని ఘనపూర్ (స్టేషన్) మండలంలోని శివునిపల్లి ఐకేపీ కొనుగోలు కేంద్రాన్ని జిల్లా పౌరసరఫరాల అధికారి రోజా రాణి సందర్శించి, నేటి ఉదయం కురిసిన అకాల వర్షం కారణంగా తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. ఈ కేంద్రంలో గోనెల రాజు అనే రైతుకు సంబంధించిన ధాన్యం పాక్షికంగా తడవగా ఆ రైతును అప్రమత్తం చేసి, ధాన్యాన్ని ఎత్తైన ప్రదేశంలో ఆరబెట్టే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. అలాగే చిల్పూర్ మండలంలోని పల్లగుట్ట గ్రామంలో 167 బస్తాలు పాక్షికంగా తడవగా ఆ ధాన్యాన్ని సమీప మిల్లుకు తరలించామన్నారు. అదే విధంగా రాజవరం కొనుగోలు కేంద్రాన్ని పర్యవేక్షించగా, ఏ విధమైన నష్టం జరగలేదని తెలిపారు. ఇదే క్రమంలో జాఫర్గఢ్ మండలంలోని తిమ్మంపేట కొనుగోలు కేంద్రాన్ని సందర్శించగా, ఇక్కడ మంద మల్లేశం, మంద చిన్నమల్లయ్య అనే ఇద్దరు రైతులకు చెందిన సన్న ధాన్యం (ఇంటి కోసం) తడవగా, ఆ ధాన్యాన్ని సంబంధిత రైతులు ఆరబెట్టడం జరిగిందన్నారు. నర్మెట మండలంలోని బొమ్మకూరు గ్రామంలో 25 బస్తాలు స్వల్పంగా తడవగా, ఆ బస్తాలను కేంద్ర నిర్వాహకులు తిరిగి ఆరబెట్టి మిల్లుకు పంపే విధంగా చర్యలు తీసుకున్నట్లు వివరించారు.రైతులందరికీ ముఖ్యంగా తెలియజేయునది ఏమనగా ఏ రైతుకూ కూడా అకాల వర్షం కారణంగా ధాన్యం తడిసినచో అధైర్యపడవద్దని, కొనుగోలు కేంద్రంలోకి తీసుకువచ్చిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వ మద్దతు ధరకు కొనుగోలు చేయడం జరుగుతుందని ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో నేటి వరకు 24,423 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 4382 మంది రైతుల నుంచి కొనుగోలు చేసినట్లు తెలిపారు.ఈ కేంద్రాల పర్యవేక్షణలో డీటీ సీఎస్ శ్రీనివాస్, దేవా, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం



**గరిడేపల్లి అక్షిత న్యూస్.**

గరిడేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల కేంద్రంలోని పైడిమర్రి ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరిగింది. శనివారం రోజు జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర పౌరసరఫరాల, భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి హాజరైనారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రేపు జరిగే హుజూర్నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశానికి మండలంలోని 57 పోలింగ్ బూత్ల నుండి భారీ సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు హాజరు కావాలని కోరినాడు. అదేవిధంగా హుజూర్నగర్ నియోజకవర్గం తన హయాంలోనే అభివృద్ధి జరిగిందని, డిసెంబర్ 15న తాను మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రోజు నుండి ఇప్పటివరకు హుజూర్నగర్ లో 2000 గృహాలకు 70 కోట్లు ఆర్ అండ్ బీ రోడ్లు పంచాయతీరాజ్ రోడ్లకు 60 కోట్లు నియోజకవర్గంలో ఎన్ ఆర్ జి నిధుల కింద 15 కోట్లు నక్కగూడెం లిఫ్ట్ ఇరిగేషన్ కు 6 కోట్లు వెచ్చించి అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడం జరిగిందని అన్నారు. పార్లమెంటు ఎన్నికల ఫలితాల అనంతరం ప్రతి గ్రామంలో రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్ల లాంటి పథకాల కోసం కృషి చేస్తానని అన్నారు. అదేవిధంగా నియోజకవర్గ ప్రజల కోసం ప్రతిరోజు మధ్యాహ్నం మూడు గంటల నుండి 5 గంటల వరకు సమయం కేటాయించి వారి సమస్యలను తెలుసుకోవడానికి కృషి చేస్తానని అన్నారు. అంతేకాకుండా నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీరారెడ్డిని దేశంలోనే అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరినాడు. సమావేశ అనంతరం టిఆర్ఎస్ పార్టీ నుండి వివిధ గ్రామాల మాజీ సర్పంచులు ముఖ్య కార్యకర్తలు సుమారు 200 మంది కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో గరిడేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ, ఆయా గ్రామాల గ్రామ కమిటీలు, బూత్ కమిటీలు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## మృతునికి నివాళులర్పించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

మండలంలోని పెర్కవేడు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గారే సాయి మల్లు శనివారం రోజు అనారోగ్యంతో మరణించగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సాయి మల్లు పార్థివ దేహానికి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమం లో ఎంపీటీసీ బండి అనూష రాజబాబు పార్టీ నాయకులు చిన్నాల రాజబాబు భాష బోయిన సుధాకర్ బందు రాజు మండల పార్టీ నాయకులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## విజయమే లక్ష్యంగా... కేసిఆర్ రోడ్డు షో

### ఈ నెల 24న మిర్యాలగూడలో శ్రీకారం మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

లోక్‌సభ ఎన్నికలలో విజయమే లక్ష్యంగా బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు ఈనెల 24న మిర్యాలగూడ నియోజకవర్గం నుండి రోడ్డు షోను ప్రారంభించానున్నారని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు తెలిపారు. రోడ్డుషోకు సంబందించి శనివారం మిర్యాలగూడ పట్టణం రెడ్డి కాలనీలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో దామరచర్ల అడవిదేవులపల్లి మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో భాస్కర్ రావు మాట్లాడుతూ రోడ్డుషోకు ఆయా మండలాల నుంచి బీఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.సమావేశంలో దామరచర్ల జడ్పీటీసీ అంగోతు లలిత హాతీరాం, జిల్లా డీసీఎంస్ ఛైర్మన్ దుర్గంపూడి నారాయణ రెడ్డి, అడవిదేవులపల్లి ఎంపిపి బాలాజీ నాయక్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ బైరం సంపత్, మాజీ వైస్ ఛైర్మన్ కుందూరు వీరకోటి రెడ్డి, నాయకులు జొన్నలగడ్డ రంగారెడ్డి, పడిగపాటి పెదకోటి రెడ్డి, కొత్త మర్రెడ్డి, భీమా నాయక్, కుర్ర శ్రీనునాయక్, వీర నాయక్ పాల్గొన్నారు.





## భారత దేశ రెండవ అత్యున్నత పౌర పురస్కారం...




**జనగామ, అక్షిత ప్రతినిధి:**

ఉమ్మడి వరంగల్ జిల్లా లో 1990 నుంచి ములుగు కలెక్టర్ కోదండరాం రెడ్డి , ఎమ్మెల్యే కోరికల జగనాథం అప్పటినుంచి ఉమ్మడి జిల్లా విడిపోయిన అప్పటి నుంచి ప్రభుత్వ అభివృద్ధి




సంక్షేమ కార్యక్రమాలు అయిన అక్షరాస్యత, ఐ కిషన్ రావు తోని మనోహరావు గారి ఆధ్వర్యం లో వేలాది ప్రదర్శనలు ,కుటుంబ నియంత్రణ , వనసంరక్షణ, హెచ్ఐవి , కరోనా, క్షయ వ్యాధి .. తది తర ప్రదర్శనలు ఇస్తూ , రోజు విడిచి చేసి ప్రదర్శనలు కాకుండా దూరదర్శన్, అల్ ఇండియా రేడియో , జాతీయ స్థాయి ప్రోగ్రామ్స్ మధ్య ప్రదేశ్, బిలై , చెన్నై , కర్ణాటక , తంజావూరు, మధురై, హంపి, బెంగుళూరు, సోలాపూరు, ఢిల్లీ లో బీదర్, హర్యానా, అయోధ్య .. అనేక ప్రదర్శనలు పలువురు ప్రశంసలు, అవార్డులు రివార్డ్ లు అందుకొని, ఈ రోజు దేశ అత్యున్నత పురసకారం అందుకోనున్నారు...

## మండల కేంద్రం లో బీజేపీ ఇంటింటి ప్రచారం

**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి ఆరూరి రమేష్ ను గెలిపించాలని రాయపర్తి మండల కేంద్రంలో శనివారం నాడు బిజెపి శ్రేణులు గడప గడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ఎన్నికల కన్వీనర్ నూనె అనిల్ మాట్లాడుతూ ప్రజా నేత మన ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వాన్ని ప్రపంచ దేశాలు కూడా స్వాగతిస్తున్నాయని ఎన్నో అభివృద్ధి పనులను బీజేపీ ప్రభుత్వం చేసింది అని సామాన్యులకు సేవ చేసే పార్టీ బీజేపీ పార్టీ అని దేశం బాగుండాలంటే మరొకసారి నరేంద్ర మోడీని భారతదేశ ప్రధానమంత్రిగా చేయడానికి వరంగల్ అభ్యర్థి ఆరూరి రమేష్ ను అధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం నియోజకవర్గ కన్వీనర్ ఎనగందుల శ్రావణ్ కుమార్, ఓబీసీ మండల అధ్యక్షులు పెండ్యాల గణేష్, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి మంచాల సుమన్ బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు బండారి దినేష్ ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు గారే అశోక్ నాయకులు నరేష్ వెంకటేష్ రాకేష్ వెంకటేష్ రాజు తదితరులు పాల్గొన్నారు.



## బాల్య మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

కుమారున్ని కోల్పోయి దుఃఖంలో ఉన్న వ్యక్తికి బాల్యమిత్రులు మేమున్నామని భరోసా ఇచ్చారు. మండల కేంద్రానికి చెందిన మచ్చ కుమార్ కుమారుడు మచ్చ రాజు ఇటీవల మరణించగా ఆ విషయం తెలుసుకున్న కుమార్ బాల్యమిత్రులు అతని కుటుంబ సభ్యులను పరామర్శించి మనో ధైర్యాన్ని కలిగించి మేమున్నామనే భరోసాను అందించారు. స్నేహితులందరూ శనివారం నాడు కుమార్ కుటుంబానికి అండగా నిలిచి 40 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సహాయం అందజేసిన వారిలో ముద్రబోయిన సుధాకర్ ఎండి అక్బర్ ఎండి హుస్సేన్ అమరేందర్ ల్యాతాకుల శ్రీనివాస్ రెడ్డి అయితలక్ష్మణ్ జంపాల మధు చిక్కొండ రవీందర్ సిరికొండ రాజిరెడ్డి గూడ రాజిరెడ్డి గట్టుమల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## బచ్చన్నపేట ఎన్నికల చెక్ పోస్ట్ తనిఖీ చేసిన డీసీపీ సీతారాం...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని గోపాల్ నగర్



చౌరస్తాలోని పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎన్నికల సందర్భంగా ఏర్పాటుచేసిన చెక్ పోస్టును శనివారం జనగామ డిసిపి సీతారాం తనిఖీ చేశారు. అనంతరం కొన్నె గ్రామంలో నూతన చెక్ పోస్ట్ ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల కోడ్ దృష్ట ప్రజలు ఎన్నికల మావలికి అనుగుణంగా ఉండాలన్నారు. ఎన్నికల నియమావళి ఉల్లంగిస్తే కఠిన చర్యలు తప్పవు అన్నారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే పంపియాలని తెలిపారు. ఈ తనిఖీ కార్యక్రమంలో జనగామ ఏసీబీ అంకిత్ కుమార్, స్థానిక ఎస్ఐ సతీష్ కుమార్ పోలీస్ సిబ్బంది, ప్రత్యేక తనిఖీ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## ఈవిఎమ్ ల భద్రతపై పర్యవేక్షణ ..డిఎస్పి రాజశేఖర్ రాజు


**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**



మిర్యాలగూడ నియోజకవర్గం పరిధిలో లోక్సభ ఎన్నికల నిర్వహణకు గాను ఎన్నికల కమిషన్ మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గానికి పంపిన ఈవీఎంలకు భారీ భద్రత నడుమ పర్యవేక్షణ నిర్వహిస్తున్నట్టు డిఎస్పి కె.రాజశేఖర్రాజు తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల తరగతి గదులలో ఈవీఎం, వివిపాట్లు లు భద్రపరిచిన గదులను శనివారం ఉదయం ఆయన తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. కేంద్ర భద్రత సాయుధ బలగాలతో 24 గంటల పాటు రక్షణ కల్పిస్తున్నామన్నారు. ఆయన వెంట ఆర్ఐ సత్యనారాయణ రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

నారీ శక్తి సత్తాచాటుదాం.. సైదిరెడ్డి గెలుపుకు పునాదులమవుదాం



వార్త 8లో




www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# తెలంగాణ దిక్సూచి

ఆదివారం, 21 ఏప్రిల్ 2024 | పేజీలు : 8


# ఓటర్లకు అవగాహనకు 'సిబిసి'



## ఫోటో ప్రదర్శనను ప్రారంభించిన ఎన్నికల సంఘం తెలంగాణ ప్రధానాధికారి వికాస్ రాజ్
## ప్రలోభ రహితంగా ఎన్నికల నిర్వహణకు సహకరించాలని ఓటర్లకు విజ్ఞప్తి

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

రాబోయే లోక్‌సభ ఎన్నికలలో ఓటింగ్ శాతం పెంపు దిశగా ఓటర్లకు అవగాహన కల్పనపై సమాచార-ప్రసార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోగల 'సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్' (సిబిసి) ఇవాళ ఒక ఫొటో ప్రదర్శనను ఏర్పాటు చేసింది. 'ఓటర్లకు ప్రణాళికబద్ధ అవగాహన కల్పన-ఎన్నికల ప్రక్రియలో భాగస్వామ్యం' (స్వీప్) కార్యక్ర మంలో భాగంగా ఈ ప్రదర్శన ప్రారంభిం చబడింది. ఇందులో 'సిబిసి' రూపొందించి, నిర్వహించిన 32 సమాచార ప్యానెళ్ల శ్రేణి చిత్రాలు ప్రదర్శించబడతాయి. ఇది 1951 నుంచి ప్రారంభమైన భారత ఎన్నికల చరిత్రను వీక్షకుల కళ్లకు కడుతుంది. అలాగే పోలింగ్ ప్రక్రియలో భాగమైన భారత ఎన్నికల సంఘం (ఇసిఐ) అనువర్తనాల నుంచి ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల వరకూ అన్ని అంశాలనూ ఈ ప్రదర్శన సమగ్రంగా వివరిస్తుంది. ఎన్నికల సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధానాధికారి వికాస్ రాజ్, ఐఎఎస్ ఈ ప్రదర్శనను ప్రారంభించారు. ప్రజాసామ్య మహోత్సవం వంటి ప్రస్తుత ఎన్నికల ప్రక్రియను స్వేచ్ఛగా, పారదర్శకంగా నిర్వహించడంలో ఓటర్లు తమవంతు పాత్ర పోషించాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ మేరకు "పోలింగ్ ప్రక్రియను మనం స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించాల్సిన అవసరం ఎంతయినా ఉంది. అంతేగాక ప్రలోభ రహితంగా...మిగతా 2లో



# రంజిత్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించండి

వార్త 8లో



# ఖమ్మం ఎంపి బరిలో స్వతంత్ర అభ్యర్థి గా షేక్ బాజీ బాబా

వార్త 8లో

# ఒక్క ఓటు ... భవిష్యత్ మార్పు

వార్త 2లో





# అకాల వర్షాలతో రైతులకు నష్టమే

వార్త 8లో



## వడదెబ్బ తగలకుండా ప్రజలు అవసరమైన జాగ్రత్తలు పాటించాలి.. జిల్లా కలెక్టర్ విపి గౌతమ్

వార్త 2లో



# శోభయాత్ర ను ప్రశాంతంగా నిర్వహించుకుందాం

వార్త 8లో

# ఒక్క ఓటు ...భవిష్యత్ మార్చు

## స్వీప్ నోడల్ ఆఫీసర్, జడ్పి సిఇఒ ప్రేంకరణ్ రెడ్డి





**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి:**

ప్రతి ఒక్కరు ఓటు వినియోగించుకుని ప్రజాస్వామ్యాన్ని పటిష్ట పర్చాలని, ఒక్క ఓటు నేతల భవిష్యత్ నే మార్చేస్తుందని స్వీప్ నోడల్ ఆఫీసర్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహక అధికారి ఎన్. ప్రేంకరణ్ రెడ్డి అన్నారు. ఎస్వీఇఇపి ఆధ్వర్యంలో శనివారం స్థానిక విద్యోదయ పాఠశాలలో జరిగిన క్రమబద్ధమైన ఓటర్స్ విద్యా మహిళా సభ్యులు అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో మిర్యాలగూడ పట్టణంలో 7 ప్రాంతాలలో మిర్యాలగూడ పట్టణం 75వ పోలింగ్ కేంద్రంలో పోలింగ్ శాతం 39.49శాతం ఓట్లు పోలు జిల్లాలోని అతి తక్కువ ఓటింగ్ నమోదైన 7 ప్రాంతాలలో మిర్యాలగూడ పట్టణంలోని 75వ పోలింగ్ స్టేషను ఉన్నదని అక్కడ ఓటింగ్ శాతం పెంచేందుకు ఇక్కడ స్వీప్ అవగాహన సదస్సు ఏర్పాటు చేశామని చెప్పారు. ఒక్క ఓటుతో చాలామంది ఓడిపోయిన సంఘటనను చాలా ఉన్నాయని ఓటు యొక్క ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ ఓటును వినియోగించుకోవాలని అన్నారు. మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ కరుణాకర్ మాట్లాడుతూ పట్టణంలో 75వ పోలింగ్ స్టేషన్లో అతి తక్కువ ఓటింగ్ నమోదు అయినందున ఎస్విఇఇపి(స్వీప్)డిఆర్డిఎ ఎపిఎం దివ్య అరుణ్ కుమార్ అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగిందని అందులో భాగంగా 85 సంవత్సరాల వృద్ధులకు హెూం ఓటింగ్కు అవకాశం ఎన్నికల సంఘం కల్పించిందని తెలిపారు. అదే విధంగా 45% ఎక్కువగా ఉండటం వంటి దివ్యాంగులకు కూడా ప్రత్యేక సదుపాయాలు కల్పించిందని చెప్పారు. అదేవిధంగా సి-విజిల్ అనే ప్లే స్టోర్ లోకి వెళ్లి అందరూ డౌన్లోడ్ చేసుకున్నట్లయితే దాంట్లో కూడా కొన్ని రకాల అంశాలున్నాయని తెలిపారు. సదస్సులో మున్సిపల్ కమిషనర్ ఎండి.యూసుఫ్, డిఎల్పిఓ రాఘవరావు డిఆర్డి ఏడిపి ఎం అరుణ్ కుమార్ మెప్మా సి ఓ లు శ్రీనివాస్, వెంకటేశ్వర్లు 75 వ వార్డు పోలింగ్ స్టేషన్ పరిధిలోని ఓటర్లు రిసోర్స్ పర్సన్స్, బిఎల్ఒ పాల్గొన్నారు.

## వరంగల్ పార్లమెంటు స్థానానికి పోటీ పడుతున్న అంతర్జాతీయ హాండ్ బాల్ క్రీడాకారుడు పోగుల అశోక్

**వరంగల్,అక్షిత బ్యూరో:**

వరంగల్ పార్లమెంట్ ఎస్సి నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థి గా బరిలో దిగుతున్న అంతర్జాతీయ హ్యాండ్ బాల్ క్రీడాకారుడు పోగుల అశోక్ వరంగల్ జిల్లా పైడిపల్లి గ్రామం నుంచి అంతర్జాతీయస్థాయి వరకు ఎదిగిన అశోక్ అనేకమంది క్రీడాకారులు జాతీయస్థాయిలో పెరిగేందుకు పేరు ప్రఖ్యాతలు గడించేందుకు ఎంతగానో కృషి చేసినాడు హ్యాండ్ బాల్ అంటేనే పైడిపల్లి వరంగల్ జిల్లా అనే విధంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో అనేక పథకాలు సాధించి వరంగల్ కీర్తి ప్రతిష్టలను జాతీయస్థాయిలో నిలిపిన క్రీడాకారుడు దాదాపు వరంగల్ ఉమ్మడి జిల్లాలో 9,000 మంది క్రీడాకారులు



ఉండగా అందులో వరంగల్ పార్లమెంట్ స్థాయిలో అత్యధికంగా ఉన్నారని చైతన్యం కలిగినటువంటి విద్యావంతులు తనను గెలిపించి క్రీడలు అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసం పార్లమెంట్లో వారి సమస్యలు ప్రస్తావించి పరిష్కారం కోసం కృషి చేస్తానని అట్టడుగు సమస్యలు పేదరికం ఆకలి బాధలనుంచి వచ్చినటువంటి తాను అన్ని కష్టాలు చవిచూశానని వారి సమస్యలు ప్రస్తావించేందుకే పార్లమెంట్లో తమ సమస్యలు ప్రస్తావించేందుకు పోటీ పడుతున్నానని ఇప్పుడు పోటీలో ఉన్న ప్రధాన పార్టీల దళిత నాయకులందరూ అగ్రవర్ణాల చేతిలో కీలుబొమ్మలేనని తనలాంటి వ్యక్తిత్వం గల వ్యక్తికి పార్లమెంటుకు పంపిస్తే ప్రజల సమస్యలు ప్రస్తావించేందుకు అవకాశం ఉంటుందని విద్యావంతులు మేధావులు చైతన్యవంతులు క్రీడాకారులు ఉద్యోగులు ఒకసారి ఆలోచించి మంచి నిర్ణయం తీసుకోవాలని తనలాంటి యువకుడు కష్టాలు తెలిసిన వారిని పార్లమెంటుకు పంపిస్తే సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని పోగుల అశోక్ అంటున్నాడు.

## ఓటర్లకు అవగాహనకు 'సిబిసి'



(మొదటి పేజీ తరువాయి)

నిర్వహణకూ సహకరించే బాధ్యత ఓటర్లదే"నని సూచించారు. ఈ కర్తవ్యంలో భాగంగా ఓటర్లు మొట్టమొదట తమ పోలింగ్ కేంద్రం ఎక్కడున్నదీ కచ్చితంగా తెలుసుకోవాలని వికాస్ రాజ్ కోరారు. పోలింగ్ కేంద్రం వివరాలు తెలుసుకునేందుకు 'ఇసిఐ' పోర్టల్ సహా మొబైల్ అనువర్తనాల వంటి పలు మార్గాలున్నాయని చెప్పారు. ఓటు హక్కును వినియోగించుకోవడం కోసం ఎన్నికల సంఘం జారీచేసిన గుర్తింపు (ఎపిక్) కార్డు లేదా 'ఇసిఐ' అనుమతించిన 12 రకాల గుర్తింపు కార్డులలో దేనితోనైనా పోలింగ్ కేంద్రానికి వెళ్లవచ్చునని ఆయన చెప్పారు. ప్రస్తుత వేసవిలో రాష్ట్రవ్యాప్తంగా వడగాలుల ప్రభావం ఉన్నప్పటికీ ఎన్నికల సంఘం తగు ఏర్పాట్లు చేస్తున్నదని తెలిపారు. కాబట్టి వేసవి ఉష్ణోగ్రతల కారణంతో ఓటు వేయకుండా ఉండవద్దని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. గడచిన ఏడెనిమిది నెలలుగా 'ఇసిఐ' అవగాహన కల్పన కార్యక్రమాలను నిర్వహిస్తోందని ఇందులో భాగంగా 'స్వీప్' కృషిని మరింత బలోపేతం చేసేందుకు 'ఎంజిబిఎస్' ప్రాంగణంలో 'సిబిసి' ఫోటో ప్రదర్శన ఏర్పాటు చేయడాన్ని శ్రీ వికాస్ రాజ్ అభినందించారు.



## వడదెబ్బ తగలకుండా ప్రజలు అవసరమైన జాగ్రత్తలు పాటించాలి..- జిల్లా కలెక్టర్ విపి గౌతమ్

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు అవుతున్నందున ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని వడదెబ్బ తగలకుండా ప్రజలు అవసరమైన జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ తెలిపారు. శనివారం నూతన కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో వడదెబ్బ నుండి రక్షణ సూచనలపై రూపొందించిన పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండదెబ్బ తగలకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలని ఉదయం 11.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల మధ్యలో అత్యవసరం అయితే తప్ప ఎండలో తిరగవద్దని అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఆశ ఎఎన్ ఎం ల వద్ద అంగన్ వాడీలలో ఓఅర్ఎస్ ద్రావణం అందుబాటులో ఉంచినట్లు పిహెచ్సి ల యందు ఓఆర్ఎస్ ద్రావణం ఐవి ఫ్లూయిడ్స్ అందుబాటులో ఉన్నాయని ఆయన అన్నారు. చిన్నారులు వయోవృద్ధులు ఇంటికే పరిమితం కావాలని ప్రతిరోజు సరిపడ త్రాగునీరు తీసుకోవాలని, వదులుగా ఉన్న దుస్తువులను ధరించాలని బయటికి వెళ్ళేటప్పుడు గొడుగు టోపిని సన్నని లేత రంగు కాటన్ వస్త్రాలను ధరించాలని ద్విచక్ర వాహనాలపై సుదూర ప్రయాణాలు చేయకూడదని సూర్యుని కిరణాలు శరీరంపై పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అలాగే ఎండలో పనిచేసే కార్మికులు తరచుగా నీటీతో పాటు ఓఆర్ఎస్ ద్రావణాన్ని తీసుకోవాలని తద్వారా వడదెబ్బ నుండి శరీరాన్ని కాపాడుకోవచ్చన్నారు. వేడి ఎక్కువగా ఉండే సమయంలో వంట చేయడం మానుకోవాలనీ వంట ప్రదేశాన్ని తగినంతగా గాలి వెలుతురు ఆడడానికి తలుపులు కిటికీలను తెరవాలని ఆల్కహాల్ టీ కాఫీ కార్బోనేటెడ్ శీతల పానీయాలు పెద్ద మొత్తంలో చక్కెరతో కూడిన పానీయాలను నివారించాలని ఇవి వాస్తవానికి ఎక్కువ శరీర ద్రవాన్ని కోల్పోవడానికి లేదా కడుపు నొప్పికి దారి తీయవచ్చని అన్నారు. అధిక మాంసకృత్తులు కలిగిన ఆహారాన్ని నిల్వ ఆహారాన్ని తినవద్దని నిలిపి ఉంచిన వాహనంలో పిల్లలను లేదా పెంపుడు జంతువులను వదిలివేయవద్దని వాహనం లోపల ఉష్ణోగ్రత పెరిగి ప్రమాదకరంగా మారవచ్చని అన్నారు. ఆర్టీసీ బస్సుల్లో వడదెబ్బ నుండి రక్షణ సూచనలతో ఉన్న ఇట్టి పోస్టర్లు ప్రదర్శించాలని బస్సు డ్రైవర్లకు కండక్టర్లకు అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. అధిక చమట దాహం బలహీనత తల తిప్పడం కండరాలు పట్టేయడం వంటి లక్షణాలు వున్నచో వడదెబ్బగా భావించి సమీప ఆరోగ్య కేంద్రం తీసుకెళ్ళడం లేదా 108కు ఫోన్ చేయాలని కోరారు. అదే విధంగా వీరికి సహాయం అందువరకు చల్లని ప్రదేశానికి తరలించాలని చల్లని నీటితో శరీరాన్ని తుడవాలనీ వీలైనంత గాలి తగిలే విధంగా జాగ్రత్త వహించాలని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. బి మాలతి టీఎస్ ఆర్టీసీ డిప్యూటీ ఆర్ఎం పవిత్ర ఉప జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. సైదులు ఎస్డీపివో నీలోహన అధికారులు తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

తొర్రురు పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డిల సమక్షంలో రాయపర్తి మండలం జగన్నాథపల్లి గ్రామ మాజీ సర్పంచ్ గూడెల్లి శ్రీను బిఆర్ఎస్ పార్టీకి రాజినామా చేసి శనివారం నాడు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వివిధ గ్రామాలకు చెందిన దాదాపు 150 మంది ఇతర పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ హామ్యా నాయక్, మండల అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకిరాల హరిప్రసాద్ గోవర్ధన్ రెడ్డి కృష్ణారెడ్డి ప్రభాకర్ నంగునూరి అశోక్, బద్దం పులిందర్ రెడ్డి, గ్రామపార్టీ అధ్యక్షులు గుగులోత్ హరిలాల్, మంగులాల్ గ్రామ సోషల్ మీడియా ఇంచార్జ్ కందుకూరి రవి ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# జిల్లాలో వివిధ ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన....

## జిల్లా పౌరసరఫరాల అధికారి రోజా రాణి....

**జనగామ, అక్షిత ప్రతినిధి:**



శనివారం నాడు, జిల్లాలోని ఘనపూర్ (స్టేషన్) మండలంలోని శివునిపల్లి ఐకేపీ కొనుగోలు కేంద్రాన్ని జిల్లా పౌరసరఫరాల అధికారి రోజా రాణి సందర్శించి, నేటి ఉదయం కురిసిన అకాల వర్షం కారణంగా తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. ఈ కేంద్రంలో గోనెల రాజు అనే రైతుకు సంబంధించిన ధాన్యం పాక్షికంగా తడవగా ఆ రైతును అప్రమత్తం చేసి, ధాన్యాన్ని ఎత్తైన ప్రదేశంలో ఆరబెట్టే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. అలాగే చిల్పూర్ మండలంలోని పల్లగుట్ట గ్రామంలో 167 బస్తాలు పాక్షికంగా తడవగా ఆ ధాన్యాన్ని సమీప మిల్లుకు తరలించామన్నారు. అదే విధంగా రాజవరం కొనుగోలు కేంద్రాన్ని పర్యవేక్షించగా, ఏ విధమైన నష్టం జరగలేదని తెలిపారు. ఇదే క్రమంలో జాఫర్గఢ్ మండలంలోని తిమ్మంపేట కొనుగోలు కేంద్రాన్ని సందర్శించగా, ఇక్కడ మంద మల్లేశం, మంద చిన్నమల్లయ్య అనే ఇద్దరు రైతులకు చెందిన సన్న ధాన్యం (ఇంటి కోసం) తడవగా, ఆ ధాన్యాన్ని సంబంధిత రైతులు ఆరబెట్టడం జరిగిందన్నారు. నర్మెట మండలంలోని బొమ్మకూరు గ్రామంలో 25 బస్తాలు స్వల్పంగా తడవగా, ఆ బస్తాలను కేంద్ర నిర్వాహకులు తిరిగి ఆరబెట్టి మిల్లుకు పంపే విధంగా చర్యలు తీసుకున్నట్లు వివరించారు. రైతులందరికీ ముఖ్యంగా తెలియజేయునది ఏమనగా ఏ రైతుకూ కూడా అకాల వర్షం కారణంగా ధాన్యం తడిసినచో అధైర్యపడవద్దని, కొనుగోలు కేంద్రంలోకి తీసుకువచ్చిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వ మద్దతు ధరకు కొనుగోలు చేయడం జరుగుతుందని ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో నేటి వరకు 24,423 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 4382 మంది రైతుల నుంచి కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఈ కేంద్రాల పర్యవేక్షణలో డీటీ సీఎస్ శ్రీనివాస్, దేవా, తదితరులు పాల్గొన్నారు.

# గాంధేయవాదిపై గరళం చిమ్ముతారా..? ఇది ప్రజాస్వామ్యమా..?

-తుమ్మలపై దాడి యత్నాన్ని ప్రతి ఒక్కరూ ఖండించాలి

-జిల్లా నలుదిక్కుల అభివృద్ధి ప్రదాత మన తుమ్మల

-ఈ దాడి యత్నం ప్రజాస్వామ్యంపై దాడి ప్రయత్నమే

-ఖమ్మం పౌరసమితి అధ్యక్షుడు డా.పులిపాటి



**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధికి ఆయనే చిరునామా. జిల్లా కేంద్రం నుంచి ఏజెన్సీలోని గుండాల వరకు అభివృద్ధి పేరు చెబితే ఆ వెనుక తుమ్మల నాగేశ్వరరావు నామస్మరణే వినిపిస్తుంది. అలాంటి అభివృద్ధి కాముకుడిపై గరళం చిమ్ముతారా..? ఇది ఎంతటి దుర్మార్గం..? ఇది ప్రజాస్వామ్యమా..? రాచరికమా..? రాజకీయ దుర్మార్గులు చేసిన ఈ దుర్మార్గం నిజంగా ప్రజాస్వామ్యంపై దాడికి యత్నమేనని ఖమ్మం పౌరసమితి అధ్యక్షుడు డా.పులిపాటి ప్రసాధ్ అన్నారు. నిన్న మీడీయాతో మాట్లాడుతూ జిల్లాను నలుదిక్కులా అభివృద్ధి చేయాలన్న ఏకైక లక్ష్యమే తప్ప ఆయన మనసులో ఎన్నడూ మరో ఆలోచన ఉండేది కాదు. గడిచిన 40 సంవత్సరాల కాలంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి ప్రదాతగా కీర్తి గడిస్తున్న తుమ్మలపై అఘాయిత్యానికి పాల్పడడం అనే ఆలోచన రావడమే అత్యంత హేయం. అవినీతి అక్రమాల మచ్చలేకుండా గాంధేయ సిద్ధాంతాన్ని నమ్మిన తుమ్మలపై దురాగతానికి పాల్పడాలన్న ఆలోచన సహించరానిది. అలాంటి దుర్మార్గపు దుశ్చర్యకి మన ప్రజాస్వామ్య దేశంలో సరైన శిక్ష పడాల్సిందే. నాలుగు దశాబ్దాల కాలంగా ఆయనతో నా సహచర్యం ఎన్నో అనుభవాల పుస్తకం. జిల్లా రాజకీయ అవనికపై మచ్చలేని చంద్రుడిగా కీర్తించబడుతున్న తుమ్మల పై అఘాయిత్య ప్రయత్నాన్ని ప్రతి ఒక్క రాజకీయ అభిమాని తెలంగాణలోని ప్రతి ఒక్క పౌరుడు ఖండించాల్సిందే. ఆ ప్రయత్నం చేసిన కారకుడికి శిక్ష పడాల్సిందేనని అన్నారు.

# చినుకు పడితే చిత్తడే

## నాదర్గుల్ ప్రభుత్వ పాఠశాల దుస్థితి

## వర్షపు నీరుతో చెరువుగా మారిన ప్లే గ్రౌండ్

## ప్రభుత్వ పాఠశాలలో పరేషాన్ అవుతున్న విద్యార్థులు

## ప్రభుత్వాలు మారిన పట్టించుకునే నాధుడు కరువాయే

## చిన్నపాటి వర్షానికి స్కూలు మొత్తం కుంట ల మారిపోయింది.






**రంగారెడ్డి అక్షిత ప్రతినిధి:**

చినుకు పడితే చిత్తడే పాఠశాల నిండా వర్షం నీరు తో కుంట లాగా మారిపోయింది విద్యార్థులు లోనికి వచ్చేది ఎలా పోయేది ఎలా వివరాల్లోకి వెళితే రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి నాదర్గుల్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చిన్నపాటి వర్షానికి పాఠశాల గ్రౌండ్ మొత్తం వర్షపు నీటితో ఉంటగా మారిపోవడం జరిగింది. విద్యార్థులు బయటకు రావాలనా పోవాలన్నా నాన్న ఇబ్బంది బోసపడటం జరుగుతుంది మన ఊరి మనబడి పేరుతో తో లక్షల రూపాయలతో అభివృద్ధి చేశాము అని నామమాత్రపు పనులు చేసి చేతులు దులుపుకున్న కాంట్రాక్టర్లు ప్రభుత్వ పాఠశాలలో కనీస వసతులు లేక పాఠశాల ప్రహార కూడా శిథిల వ్యవస్థకు చేరుకోగా పాఠశాల ముందే చెత్తకుప్పలుగా మార్చడం జరిగింది స్థానికంగా ఉన్న గ్రామ కార్పొరేటర్లు కనీసం పాఠశాల వైపు కన్నెత్తి చూడకపోవడం ఆశ్చర్యకరం ఇప్పటికైనా స్థానిక అధికారులు నాదర్గుల్ కార్పొరేటర్లు స్పందించి ప్రభుత్వ పాఠశాలలో ఉన్నటువంటి సమస్యలను తక్షణమే అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించాల్సింది మీడియాతో తెలియజేయడం జరిగింది.

# ఖమ్మం ఎంపి బరిలో ఆధార్ పార్టీ అభ్యర్థిగా కుక్కల నాగయ్య

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

లోకసభ సాధారణ ఎన్నికలను పురస్కరించుకుని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గానికి ఆధార్ పార్టీ అభ్యర్థి గా కుక్కల నాగయ్య శనివారం రెండో సెట్ నామినేషన్ దాఖలు చేశారు. ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం గంధసిరి గ్రామానికి చేందిన కుక్కల నాగయ్య ఎంబిఎ పూర్తి చేశారు. పెట్టుబడిదారులు కాంట్రాక్టర్లు మాత్రమో కాదు నాలాంటీ విద్యావంతులు కుడా రాజకీయాలలోకి రావాలని సామాన్యులు సైతం పోటీ చేయాలని ఉద్దేశ్యంతో ఆధార్ పార్టీ తరపునా గతంలో అసెంబ్లీలో పోటీ చేశారు. వేయికి పైగా ఓట్లు సంపాదించారు. ఇప్పుడు ఖమ్మం ఎంపి బరిలో నామినేషన్ దాఖలు చేశారు.



# నీటి ఎద్దడి నివారణకు పక్క చర్యలు- ఎంపీపీ బుర్ర రేఖ మహేందర్ గౌడ్

రంగారెడ్డి అక్షిత ప్రతినిధి :అబ్దుల్లాపూర్ మెట్ మండల లో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిపి బుర్ర రేఖ మహేందర్ గౌడ్ అధ్యక్షతన శనివారం రోజు జరిగిన మండల సమావేశానికి పాల్గొని వివిధ శాఖల అధికారులతో మాట్లాడుతూ తమ నివేదికలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి బింగి దేవదాస్ గౌడ్ , ఎంపీడీవో శ్రీవాణి , ప్రత్యేక అధికారులు , ఎంపీటీసీ లు భిమగౌని భాస్కర్ గౌడ్ ,కేశెట్టి వెంకటేష్, బాల లింగస్వామి ,చేగూరి వెంకటేష్ ,అనిత మహేందర్ గౌడ్ ,లావణ్య యాదగిరి ,మండల కో ఆప్షన్ మహమ్మద్ గౌస్ ,ఎంపీవో వినోదం ,పంచాయతీ కార్యదర్శి లు,వివిధ శాఖల మండల అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కోదాడలో ఘనంగా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

## జనం మెచ్చిన నాయకుడు చంద్రబాబు

## రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ముత్తినేని సైదేశ్వర రావు

**కోదాడ అక్షిత ప్రతినిధి**





కోదాడ నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ముత్తినేని సైదేశ్వర్ రావు ఆద్వర్యంలో వారి నివాసం లో పార్టీ నాయకులు కార్యకర్తలు సహకారంతో చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ముత్తినేని సైదేశ్వర రావు మాట్లాడుతూ ప్రపంచం మెచ్చిన నాయకుడు చంద్రబాబు నాయుడు అని దేశంలో ప్రజాస్వామ్యవాదుల్లో చంద్రబాబు నాయుడు ఒకరని కొనియాడారు రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధి లోకి వస్తుందని వారు తెలిపారు చంద్రబాబు పరిపాలనలో ప్రజలు సుభిక్షంగా ఉంటారని తెలిపారు అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన కేకును కట్ చేసి పార్టీ నాయకులకు కార్యకర్తలకు అందజేసి చంద్రబాబు నాయుడుకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో కోదాడ మున్సిపాలటీ నాయకులు కోదాడ చిలుకూరు అనంతగిరి మండలనాయకులు పిట్టలశోభన్ బాబు కొండ సోమయ్య. కొల్లు సత్యనారాయణ. కోదాడరేవంత్ రెడ్డి. ముంద్రారామారావు. సోమపంగుసహదేవ్. ఏటుకూరిసురేష్. కొత్తానరేష్ రెడ్డి. బొల్లు రామకృష్ణ. చావాహరినాథ్. షేక్ బాబాషర్ఫుద్దిన్. బత్తిని రవీంద్ర. కె రాంబాబు. కంసానిరోషయ్య. బొర్రాహన్మంతరావు. కొత్తాహన మారెడ్డి. యం రవి. హబీబ్. సజ్జారామెహన్ రావు. జనార్దన్ రెడ్డి. సిహెచ్ బాబు పి నరసింహరావు. టి సూరిబాబు. బి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# చలి వేంద్రం, మజ్జిగ కేంద్రంను ప్రారంభించిన కార్పొరేటర్

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి...**




మియాపూర్ డివిజన్ పరిధిలోని ప్రశాంత్ నగర్ లో భవాని బైక్ పాయింట్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలి వేంద్రం మరియు మజ్జిగ కేంద్రం ను మియాపూర్ కార్పొరేటర్ ఉప్పాల పాటి శ్రీకాంత్ ముఖ్య అతిథి గా పాల్గొని చలి వేద్రం ను ప్రారంభించారు రోజు రోజుకూ ఎండలు విపరీతంగా పెరిగిపోతున్నాయని ప్రజలు ఎండలకు నీళ్లకు ఇబ్బంది పడకుండా ఉండటానికి ఈ చలివేంద్రం దాహార్తిని తీర్చడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని, చలివేంద్రాలు ప్రజల దాహాన్ని తీర్చడానికి ఎంతో దోహద పడుతాయని మరియు బాటసారులు ,,ప్రజలందరూ చలి వేంద్రం ని ఉపయోగించుకోవాలి, నీటి దానం చాల గొప్పదని పేర్కొనడం జరిగినది .వేసవి కాలంలో ప్రజలకు ఉపయోగపడేలా ఇలాంటి చలి వేంద్రలు ఏర్పాటు చేయడం మంచి కార్యక్రమం అని ఈసందర్భంగా చలి వేంద్రం ఏర్పాటు చేసిన నిర్వాహకులు భవాని బైక్ పాయింట్ వారి ని ఈ సందర్భంగా ప్రత్యేకంగా ఉప్పాల పాటి శ్రీకాంత్ అభినదించడం జరిగింది, ఈ కార్యక్రమంలో భవాని బైక్ పాయింట్ యజమాని భీమ్ రావు, హనుమంత్ రావు, శరత్, షఫీ, బీమ్ రాజు, బాలు గౌడ్ , రవి,శేఖర్ యాదవ్,సాగర్, మల్లేష్,కాలనీ వాసులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# ఇబ్రహీంపట్నం నియోజికవర్గం కాంగ్రేస్ పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి!

## నేటి నామినేషన్ తో భువనగిరి దద్దరిల్లాలి!

## చామల కిరణ్ అన్న విజయానికి సంకేతమివ్వాలి!

**రంగారెడ్డి అక్షిత ప్రతినిధి :**



రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో శనివారం రోజు టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మన భువనగిరి పార్లమెంట్ కాంగ్రేస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ఏప్రిల్ 21వ తేదీన ఆదివారం సాయంత్రం 4:00 గంటలకు భువనగిరి పట్టణంలో సాయంత్రం 4:00 గంటలకు వేలాదిమంది తో భారీ ఎత్తున నామినేషన్ వేయడం జరుగుతుంది. ఇట్టి నామినేషన్ కార్యక్రమానికి మన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి విచ్చేస్తున్నారు. కావున ఇబ్రహీంపట్నం ముద్దుబిడ్డ మన గౌరవ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి నాయకత్వంలో ఇబ్రహీంపట్నం నియోజికవర్గం నుండి జిల్లా, బ్లాక్, మండల, మున్సిపల్, గ్రామ, వార్డు నాయకులు అన్ని విభాగాల నాయకులు,ప్రతి బూత్ నుండి పెద్ద ఎత్తున కాంగ్రేస్ పార్టీ కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయగలరని కాంగ్రేస్ పార్టీ శ్రేణులకు టి పి సి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# గురుకుల ఫలితాలలో.. "సరిలేరు మాకెవ్వరు" - గ్రేట్ వే స్కూల్ విద్యార్థుల ప్రతిభ

## - 118 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 102 మంది ఎంపిక




**అక్షిత, తిరుమలగిరి (సాగర్) :**

ఇప్పటికే వివిధ రకాల పోటీ పరీక్షలలో వివిధ కార్యక్రమాలలో ప్రతిభను కనబరుస్తూన్న మండలంలోని గ్రేట్ వే స్కూల్,శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు మరోసారి సత్తా చాటారు. శుక్రవారం విడుదలైన గురుకుల ఫలితాలలో "సరిలేరు మాకెవ్వరు"అనే తరహాలో ఒక ప్రత్యేకతను చాటుకున్నారు. తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలో ఉన్న ఒకే ఒక ప్రైవేటు పాఠశాల గ్రేట్ వే పాఠశాల కావడంతో ఆ పాఠశాల యాజమాన్యం విద్యార్థుల చదువుపై క్రమశిక్షణ పై శ్రద్ధ చూపుతూ వస్తుంది. ప్రతి ఏడు పదవ తరగతి ఫలితాలతో పాటు కల్చరల్ ప్రోగ్రామ్స్,ఆటల పోటీలలో కూడ తమ సత్తా చాటుతూనే ఉన్నారు. నిన్న వెలువడిన ఐదవ తరగతి గురుకుల ఫలితాలలో మరోసారి తన సత్తాను నిలబెట్టుకుంది. గురుకులాలలో 5వ తరగతి ప్రవేశ పరీక్ష ఫలితాలలో పాఠశాల నుండి ఏకంగా 118 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 102 మంది విద్యార్థులు వివిద గురుకుల విద్యాలయాల్లో సీట్లు సాధించి మరో రికార్డును సృష్టించారు. ఒక గురుకుల ఫలితాలే కాకుండా ఆలిండియా సైనిక్ స్కూల్, నవోదయ, తెలంగాణ సైనిక్ స్కూల్, ఏకలవ్య (%జదీూజు%)మోడల్ స్కూల్ లలో ప్రతి సంవత్సరం సీట్లు సాధించడం జరుగుతుంది. ఈ సందర్భంగా శనివారం పాఠశాలలో జరిగిన విద్యార్డుల అభినందన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎల్. బ్రహ్మచారి మాట్లాడుతూ.. ఎంపికైన వారంతా భవిష్యత్తు పరంగా ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకుంటూ ముందుకు సాగాలని పేర్కొన్నారు. ఈ మేరకు ఉపాధ్యాయ బృందంతో కలిసి విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం నాగయ్య, వెంకట్ రెడ్డి, మల్లయ్య, బషీర్, మంజుల, సాయి కుమార్, శ్రీనివాస్, మోక్షారాణి,శోభరాణి ,సరిత,సోనీ,కల్పన తదితరులు పాల్గొన్నారు....

# అగ్ని ప్రమాదాల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలి ముగింపు వరోత్సవాల సందర్భంగా డీసీపీ బారి

**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ జిల్లా అగ్నిమాపక కేంద్రంలో అగ్నిమాపక వారోత్సవాలు ముగింపు కార్యక్రమం... కార్యక్రమం లో పాల్గొన్న సెంట్రల్ జోన్ డిసిపి భారీ ఏసిపి నందిరామ్ నాయక్,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటరమణ,ఇన్స్పెక్టర్ లు ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు ఈ సందర్భంగా అగ్ని ప్రమాద నివారణ చర్యలు ప్రమాదం జరిగితే అనుసరించవలసిన వ్యూహాల పై అవగాహన కల్పించారు.



# ఈద్ మిలాప్ తో ప్రజల మధ్య ఐకమత్యం మత సామరస్యం పెంపొందుతాయి

## -వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలు చాలా గొప్పవని ఈ విషయంలో భారతదేశం మిగతా దేశాలకు ఆదర్శంగా నిలుస్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మార్కెటింగ్ మరియు చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం సాయంత్రం షాదీ ఖానాలో జమాఅతె ఇస్లామి హింద్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు జైనుల్ పాషా అధ్యక్షతన జరిగిన జరిగిన ఈద్ మిలాప్ (పండగ కలయక) కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈద్ మిలాప్ కార్యక్రమం చాలా గొప్పదని దీని ద్వారా సమాజంలో ప్రజల మధ్య ఐకమత్యం, మత సామరస్యం సోదర బావము పెంపొందుతాయన్నారు. అందుకే భారతదేశము అనేక మతాల సాంప్రదాయాల నిలయమని భిన్నత్వంలో ఏకత్వం అని దీని ప్రత్యేకత అని దీని అందరూ కాపాడుకోవాలని అన్నారు. ముఖ్య వక్తగా విచ్చేసిన హనుమాన్ దేవాలయం పూజారి ఇంగువ అజయ్ కుమార్ శర్మా మాట్లాడుతూ మనం మంచి వ్యక్తులుగా మారాలంటే తప్పనిసరిగా దైవ సూత్రాలు ఆధారంగా జీవించాలన్నారు మనందరికీ సృష్టికర్త ఒకడని ఆయన మాటల్ని మనం అర్థం చేసుకోలేకపోవటం వల్లే సమాజంలో అలజడలు చెలరేగుతున్నాయన్నారు. మనిషి సత్యం మాట్లాడుతూ ధర్మంగా బ్రతకాలి మనందరం పరస్పరం సోదరులుగా మెలుగుతూ ధర్మ మార్గంలో నడిస్తే దేవుడు కూడా సంతోషిస్తాడన్నారు ఇలాంటి మంచి కార్యక్రమాన్ని నిర్వహించినందుకు నిర్వాహకులను అభినందించారు. మరొక అతిథి చర్చి పాస్టర్ జాకబ్ సుధీర్ కుమార్ మాట్లాడుతూ బైబిల్ గ్రంథం కూడా పరమత సహనాన్ని సోదర భావాన్ని బోధిస్తుందన్నారు మనిషి తన వలె తన పొరుగు వారిని ప్రేమించాలన్నారు. పరస్పరం సోదరులుగా మెలుగుతూ దైవ సూత్రాల ప్రకారం జీవితం గడిపితే సుఖ సంతోషాలతో ఉంటామన్నారు. చివరిగా జమాఅతె ఇస్లామి హింద్ రాష్ట్ర సలహా మండలి సభ్యులు సాదిఖ్ అహ్మద్ మాట్లాడుతూ మనందరి సృష్టి కర్త అయిన దేవుడు ఒక్కడే. మనమంతా ఒక్కటేనని, కులమతాలకు అతీతంగా ఒకరి సుఖదుఃఖాలను మరోకరు పంచుకుంటూ కలిసి మెలిసి జీవించినప్పుడే సమాజం లో శాంతి సామరస్యాలు వెల్లివిరుస్తాయని అన్నారు. మనుషులంతా ఒక్కటేనని కులమతాల హెచ్చుతగ్గులు లేవని, ఉన్నదాంతో తృప్తి పడుతూ మంచివారిగా జీవించాలి రంజాన్ ఉపవాసాలు శిక్షణ ఇస్తాయని అన్నారు. ఒకరి పండుగలు పర్వదినాలు మరోకరు పంచుకుంటే ప్రేమానురాగాలు ఆప్యాయత అనుబంధాలు పెరుగుతాయని అన్నారు. దివ్య ఖుర్ఆన్ బోధనలు మానవాళికి ఇహంలోనూ పరంలోనూ దారిచూపుతాయని మంచి చెడుల విచక్షణ చూపే ఈ గ్రంథం రమజాన్ నెలలో అవతరించిందని అందుకుగాను రమజాన్ నెలకు ప్రాముఖ్యం లభించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్ అర్ జీవన్ కుమార్ బుద్దిస్ట్ పిడమర్తి వి సిద్దార్ధ జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్ సమి ఖిల్లా ఇంద్రనగర్ ఇస్లాంపేట అధ్యక్షులు అబ్దుల్ మలిక్ అబ్రార్ అలీ షేక్ రఫీ సభ్యుల ఖలిల్ అహ్మద్ ఖాన్ అబ్దుస్ సుబూర్ అబ్దుల్ ముజీబ్ యూసఫ్ షరీఫ్ గౌస్ నిజాముద్దీన్ జిల్లా మహిళా అధ్యక్షురాలు అస్మా అన్జుమ్, ఖిల్లా ఇంద్రనగర్ ఇస్లాంపేట అధ్యక్షురాలు అస్ఫియ అన్జుమ్ హుస్సేన్ బీ ఖాసిమ షాహిన్ సభ్యులు గౌసియ నస్రీన్ హాజిరా సీమ అతహర్ అఫ్రోజ్ సమీన ఆరిఫా జాహెరా స్టూడెంట్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షులు అమీర్ ఒసామా పట్టణ అధ్యక్షులు అబ్దుల్ హాలీం గర్ల్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ పట్టణ అధ్యక్షురాలు ఖదిజతుల్ కుబ్రా సెక్రటరీ సీమా నాజనీన్ ఎంపిజే జిల్లా అధ్యక్షులు ఖాసిం రాయల నాగేశ్వరావు సాదు రమేష్ రెడ్డి తుపాకుల ఎలగొండ స్వామి పుచ్చకాయల వీరభద్ర మహమ్మద్ అష్రూప్ అహసన్ చంద్ర శేఖర్ రాము మధు వెంకన్న మరియు పట్టణ పలువురు ముస్లిం మరియు పాల్గొన్నారు.







# మాజీ మంత్రి పువ్వాడ పై చేసిన ఆరోపణలను ఖండించిన బీఆర్ యస్ నేతలు

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఓ నిరాధారమైన వార్త ను చూపిస్తూ ప్రస్తుత మంత్రి తుమ్మల నాగేశ్వర రావు పై ఎన్నికల సమయంలో దాడి చేయడానికి మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కుట్ర పన్నారని నిరాధారమైన ఆరోపణలను బీఆర్ యస్ నేతలు తీవ్రంగా ఖండించారు. శనివారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మేయర్ పునుకొల్లు నీరజ టౌన్ అధ్యక్షుడు పగడాల నాగరాజు మాజీ డిసిసిబి చైర్మన్ కురాకుల నాగభూషణం కార్పొరేటర్ మక్బూల్ దండా జ్యోతి రెడ్డి మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్ మైనార్టీ అధ్యక్షుడు తాజుద్దీన్ ఉద్యమకారుడు బొమ్మెర రాంమూర్తి నరేందర్ లీగల్ సెల్ నాయకుడు మేకల సుగుణ రావు లు తీవ్రంగా ఖండించారు. తుమ్మల పై దాడి చేసే అవసరం మాకు లేదు. అబద్ధాలను నిజం చేయాలని కాంగ్రెస్ నాయకులు చూస్తున్నారు. గత ఎన్నికలలో ఇష్టానుసారంగా హామీలు ఇచ్చారు. అవి నెరవేర్చలేదు. ప్రజలకు ఏం సమాధానం చెప్పాలి తోచని స్థితిలో ఆయా అంశాన్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నంలో భాగంగానే కాంగ్రెస్ నేతల ఆరోపణలు చేస్తూన్నారని అన్నారు. హామీలు నెరవేర్చకుండా ప్రజలముందుకు ఎలా వస్తారు. ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కుయొక్తులు పన్నుతున్నారు ఈ కాంగ్రెస్ నాయకులు. పువ్వాడ కుటుంబం 5 దశాబ్దాలుగా ప్రజల మన్ననలను పొందుతుంది. వారి కుటుంబం తెరిచిన పుస్తకం. మాజీ మంత్రి పువ్వాడ కుటుంబంపై ప్రత్యర్థులు బురద చల్లే ప్రయత్నాలు చేస్తున్నారు. రాజు మెప్పు పొందేందుకే వెనక ఉండే సామంతుల లాగా కాంగ్రెస్ నాయకులు వ్యవహరిస్తున్నారు. పువ్వాడ ను ఎదుర్కొనే శక్తిలేక పాలేరులో పోటీ చేసిన వ్యక్తిని బరిలోకిదించారు. ఈ ఆరోపణలపై మీ దగ్గర ఆధారాలు ఉన్నాయా ఉంటే మీడియా ముందు పెట్టండి. ప్రజలకు తెలపాలన్నారు.




# కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా ఆధ్వర్యంలో గీత కార్మికుడికి ఆర్థిక సహకారం



**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

రామన్నపేట మండలం మునిపంపుల గ్రామానికి చెందిన గీత కార్మికుడు కూనూరు పాండు ఇటీవల తాటి చెట్టు పైనుండి గాయాలు కావడం జరిగింది పేద కుటుంబానికి చెందిన గీత కార్మికుడి సంబంధించిన వివరాలు తెలుసుకున్న కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా ట్రస్టు సభ్యులు, వేంటనే వారి కుటుంబానికి రూ. 10వేల ఆర్థికసాయాన్ని మంజూరు చేసీ గాయపడిన గీతకార్మికుడు ఇంటివద్ద వాలంటీర్లు నాతి కాటమయ్య, నాతి స్వామి, అంతటి స్వామి, మల్లం మహేష్ ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమం లో గీత కార్మిక సంఘం నాయకులు తొలుపునూరీ శ్రీనివాస్, తాల్లపల్లి జితేందర్, మాజి సర్పంచ్ కూనూరు రాములమ్మరవికుమార్, పబ్బు అంజయ్య, నోముల రమేష్, జంపాల ఉమాపతి, పాల్గొన్నారు.

# జిల్లాలో పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణం లో జరిగే విధంగా చూడాలి. అని అన్నారు జిల్లా ఎస్పీ కోటి రెడ్డి

**అక్షిత వికారాబాద్ జిల్లా బ్యూరో :**

జిల్లా ఎస్పీ ఈ రోజు జిల్లాలో పోలీస్ కార్యాలయం లోని కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో ఎస్పీ ముందుగా పోలీస్ అధికారులతో పార్లమెంట్ ఎన్నికల సందర్బగా పోలీస్ స్టేషన్ ల పరిధిలలో



ఉన్నటువంటి పోలింగ్ లొకేషన్స్, పోలింగ్ రూట్స్, క్రిటికల్ పోలింగ్ స్టేషన్స్ పైన చర్చించడం జరిగింది. ఇట్టి సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల దృశ్య జిల్లాలో ఎలాంటి అలజడులు జరగకుండా ప్రశాంతమైన వాతావరణం లో జరిగే విధంగా, ఓటర్లకు ఎవరి బెదిరింపులు లేకుండా ప్రశాంతంగా వాతావరణం లో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకొనే విధంగా చూడాలని, చెక్ పోస్ట్ లలో తనిఖీలు మరింత పాటిష్టం చేయాలనీ, మద్యం, డబ్బులు, ఓటర్లకు ప్రలోబలకు గురిచేసే వస్తులపైన ప్రత్యేక నిఘా పెట్టాలని, ఎన్నికలలో ఇబ్బందులను సృష్టించే వారిపైన బ్యాండోవర్ చేయాలనీ, ఏవైనా పెండింగ్ ఉంటే వెంటనే పూర్తి చేయాలనీ, ఎన్నికల సందర్భంగా జిల్లాకు వచ్చే కేంద్ర బలగలతో సమన్వయం తో కలసి పని చేయాలనీ, తమ పోలీస్ స్టేషన్ పరిధిలలో ఉన్న సున్నితమైన, అతిసున్నతమైన విషయాల పట్ల అవగాహనా కల్గి ఉండాలని ఎస్పీ తెలిపినారు. అనంతరం ఎస్పీ పోలీస్ స్టేషన్స్ నందు నమోదు అయినా కేసుల పైన సమీక్షా నిర్వహించడం జరిగింది. ముందుగా పోలీస్ స్టేషన్స్ లలో నమోదు అయినా కేసుల వివరాలను ఎస్పీ అడిగి తెల్సుకోవడం జరిగింది. ఇట్టి సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్నటువంటి కేసులను వెంటనే పూర్తిచేయాలనీ, కోర్ట్ అధికారులతో ఇప్పటి కప్పుడు సమన్వయం మీటింగ్ లు ఏర్పాటు చేసి కేసులలో ఎక్కువగా శిక్షలు పడేవిదంగా చూడాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలపైన ప్రత్యేక నిఘా పెట్టాలని, డ్రాంక్ %ఌ% డ్రైవ్, యాక్ట్, బహిరంగ ప్రదేశాలలో మధ్యపానం సేవించే వారిపైన చర్యలు తీసుకోవాలని, రెడ్డి , తాండూర్ డీస్పీ బాలకృష్ణ రెడ్డి , ఆర్ డీస్పీ వీరేష్ , జిల్లాలోని ఇన్స్పెక్టర్ లు, సర్కిల్ ఇన్స్పెక్టర్ లు, పోలీస్ స్టేషన్స్ లు సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

# అభివృద్ధి పనులలో వేగం పెంచండి: జిడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

**వరంగల్, అక్షిత బ్యూరో:**



అభివృద్ధి పనులలో వేగం పెంచాలని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా శనివారం కమిషనర్ హన్మకొండ పరిధి వడ్డేపల్లి బండ్ పై కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతి క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కాంపౌండ్ పనులతో పాటు సందర్శకులు వీక్షించడానికి వీలుగా (వ్యూ డెక్)పనులు, సైకిల్ ట్రాక్ ల్యాండ్ స్కేపింగ్ పనులను జూన్ నెల వరకు పూర్తి చేయాలని, కాంట్రాక్టర్ పిఎంసి ఇరువురు సమన్వయంతో పనిచేసి బండు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. కరీంనగర్ ప్రధాన రహదారి ఏల్లాపూర్ వద్ద గ్రాండ్ ఎంట్రెన్స్ ఏర్పాటు పనులను పరిశీలించిన కమిషనర్ నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని అన్నారు. ఏనుమాముల ప్రాంతంలోని బాలాజీ జంక్షన్ వద్ద నిర్మిస్తున్న బ్యూటిఫికేషన్ పనులను పరిశీలించిన కమిషనర్ ఏర్పాటు బాగుందని, హనుమకొండ ప్రాంతంలో కూడా ఇదే తరహాలో ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని ఎస్ ఈ కు సూచించారు. నర్సంపేట ప్రధాన రహదారి వద్ద గల గ్రాండ్ ఎంట్రన్స్ పనులను పరిశీలించిన కమీషనర్ నెల లోగా స్టీల్ ఏర్పాటు పనులు పూర్తి చేయాలన్నారు. క్రిస్టియన్ కాలనీలో పర్యటించి కమ్యూనిటీ హాల్ ఏర్పాటు పనులను గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎస్ ఎన్ ఎమ్ క్లబ్ వద్ద కొనసాగుతున్న జంక్షన్ బ్యూటిఫికెషన్ పనులలో వేగం పెంచాలని ఇంజనీరింగ్ అధికారులను ఈ సందర్భంగా కమీషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమం లో ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర సి ఏం హెచ్ ఓ డా.రాజేష్, హెచ్ ఓ రమేష్, ఈ ఈ లు రాజయ్య, సంజయ్ కుమార్, డి ఈ లు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ స్కీం లలో పెట్టుబడులు పెట్టి మోసపోకండి.. ఎస్సై శోభన్ బాబు

**అక్షిత న్యూస్ మాడుగుల పల్లి:**



మోసపూరిత నకిలీ స్కీముల్లో పెట్టుబడులను పెట్టి ప్రజలు మోసపోవద్దని మాడుగుల పల్లి ఎస్సై శోభన్ బాబు ఒక ప్రకటనలో సూచించారు చైన్ లింకులతో పెట్టడం పెట్టించిన తర్వాత మొదటిగా కొంత ఇస్తూ ఆశ చూపించి అధిక మొత్తంలో పెట్టుబడులు పెట్టిన తర్వాత వాటిని ఎత్తివేస్తారని పేర్కొన్నారు ప్రజలు ఇలా మోసపోయామని తమ వద్దకు కేసులు వస్తున్నారు కాబట్టి ఇటువంటి మోసాలను ప్రజలు ఎప్పటికప్పుడు గమనిస్తూ చైన్ లింకు వ్యవస్థని కానీ తక్కువ డబ్బు కడితే ఎక్కువ డబ్బు వస్తుందని ఆశ చూపెట్టిన వారి ని ఎవరిని కూడా నమ్మవద్దని ఆయన సూచించారు.

# టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు జన్మధిన వేడుకలు

## -ఆలయంలో చంద్రబాబు నాయుడు పేరుతో ప్రత్యేక పూజలు

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**





తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు 75 వ పుట్టినరోజు సందర్భంగా ఖమ్మం నగరంలోని శ్రీ జలాంజనేయ స్వామి ఆలయంలో ఖమ్మం నియోజకవర్గం ఇంచార్జ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూరపాటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సంధర్భంగా కూరపాటి మాట్లాడుతూ ప్రపంచం మెచ్చిన నాయకుడు చంద్రబాబు నాయుడు అని దేశంలోనే ప్రజాస్వామ్య వాదుల్లో చంద్రబాబు నాయుడు ఒకరిని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి గుత్తా సీతయ్య ఖమ్మం నగర పార్టీ అధ్యక్షుడు వడ్డేం విజయ్ నగర ప్రధాన కార్యదర్శి గుండపిని నాగేశ్వరావు సానబోయిన శ్రీనివాస్ గౌడ్ వాడపల్లి బిక్షపతి ఎర్నం జేమ్స్ శేషగిరి డివిఎస్ సత్యనారాయణ డివిఎస్ నారాయణ మేడ శ్రీనివాస్ మునగపాటి సంపత్ భాస్కర్ గొర్రె ముచ్చు రాజు గుడిపూడి నాగేశ్వరావు ముర్తుజ ఓర్సు కృష్ణ జొన్నలగడ్డ వెంకటరత్నం సాకాని నాగరాజు కోవెలమూడి జగదీష్ ఉన్నం శ్రీనివాసరావు మహిళా నాయకురాలు మేకల సత్యవతి తాడిశెట్టి స్వాతి రంగిశెట్టి మంగమ్మ ఝాన్సీ లావణ్య సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సన్మానించిన స్కూల్ యాజమాన్యం.. అఖిల బేగం

**అక్షిత న్యూస్ మాడుగులపల్లి:**

నల్లగొండ జిల్లా మాడుగులపల్లి మండలం మాచనపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో 4వ తరగతి చదువుతున్న దర్శనపు శ్రావ్య తండ్రి శ్రీను ఐదవ తరగతి గురుకుల పరీక్ష ఫలితాలలో డిండి గురుకుల పాఠశాలకు సెలెక్ట్ అవడంతో దర్శనపు శ్రావ్యను పాఠశాల ప్రధానోపాధ్యాయులు అఖిల బేగం ఆధ్వర్యంలో తోటి విద్యార్థులు శాలువాతో మరియు పూల బొకేలతో ఘనంగా సన్మానించారు అనంతరం ప్రధానోపాధ్యాయులు అఖిల బేగం మాట్లాడుతూ మాచనపల్లి పాఠశాల నుండి ఇప్పటివరకు ఏ ఒక్కరు కూడా గురుకులకు సెలక్టు కాలేదని మొట్టమొదటిసారిగా దర్శనపు శ్రావ్య గురుకుల సీటు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు ప్రధానోపాధ్యాయులు అఖిల బేగం తెలిపారు. అనంతరం సీటు సాధించిన దర్శనపు శ్రావ్య స్కూల్ యాజమాన్యానికి తోటి విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేసి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తోటి విద్యార్థులు ధరణి, విద్యాచరన్, శివప్రసాద్, రామ్ చరణ్, యశస్వి, పావని, సౌమ్య,రశ్మిత తదితర విద్యార్థులు ఉన్నారు.



# పల్లె ప్రకృతి వనాలు, నర్సరీలు, సంపదవనాల నిర్వహణ సక్రమంగా ఉండాలి...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

శనివారం నాడు, జిల్లాలోని బచ్చన్నపేట మండలంలోని గోపాల్ నగర్ గ్రామ పంచాయతీ పరిధిలో గల పల్లె ప్రకృతి వనాలు, నర్సరీలు, ఉపాధి హామీ పనులు, నర్మెట మండలంలోని గండిరామారం, బొమ్మకూర్ గ్రామ పంచాయతీల్లోని సంపదవనాలను అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్ పరిశీలించారు. అనంతరం బచ్చన్నపేటలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులతో ఆయన సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేసవి కాలం దృష్ట్యా ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా తాగునీటి సరఫరా నిరంతరం అందించాలని పేర్కొన్నారు. తాగునీరు అందించే ట్యాంక్ లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు. బోరు బావుల్లో ఎప్పటికప్పుడు చెత్తను తొలగించి పరిశుభ్రంగా ఉంచాలన్నారు. నర్సరీల్లో మొక్కలకు నిరంతరం నీరు అందించాలని, వాటి సంరక్షణకు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. చుట్టూ ఫెన్సింగ్ పకడ్బందీగా ఉండాలని అన్నారు. పల్లె ప్రకృతి వనాల్లో పిచ్చి మొక్కలను తొలగించాలని ఆదేశించారు. అలాగే ఉపాధి హామీ పనులను పర్యవేక్షించారు. ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో 200 మంది కూలీలకు ఉపాధి హామీ పనులు కల్పించాలన్నారు. ఉపాధి హామీ పని ప్రదేశాల్లో కూలీల కోసం మౌలిక సదుపాయాలను కల్పించాలన్నారు. నీడ(షెడ్లు), తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండాలన్నారు. సంపదవ నాల్లో పెద్ద మొక్కలను నాటాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ మొగులప్ప, బచ్చన్నపేట ఎంపిడిఓ రఘురామకృష్ణ, నర్మెట ఎంపిడిఓ ఖాజా మొయినుద్దీన్, సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# పకడ్బందీగా పోస్టల్ బ్యాలెట్...!

## పోస్టల్ బ్యాలెట్ (ఏవీఎస్సీ, ఏవీపీడీ, ఏవీసీఓ, ఏవీఈఎస్) పై శిక్షణ కార్యక్రమం నిర్వహణ...!!

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్...!!!





**జనగామ, అక్షిత ప్రతినిధి**

లోక్ సభ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. శనివారం నాడు, జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో సెక్టోరల్ అధికారులు, పోస్టల్ బ్యాలెట్ టీమ్స్ కు పోస్టల్ బ్యాలెట్ (ఏవీఎస్సీ, ఏవీపీడీ, ఏవీసీఓ, ఏవీఈఎస్) పై జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లోక్ సభ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ, నిబంధనలు, తదితర అంశాలపై దిశానిర్దేశం చేశారు. 85 ఏళ్ల పై బడిన వయోవృద్ధులు, దివ్యాంగులు, ఎసెన్షియల్ సర్వీసెస్ ఓటర్లు, కొవిడ్ బాధితులు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి ఎన్నికల కమిషన్ పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని కల్పించిందన్నారు. 85 సంవత్సరాల పై బడిన వయోవృద్ధులు, దివ్యాంగులు ఇంటి నుంచి ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఫార్మ్-12%డ% ద్వారా ఈ నెల 23 లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మే 3 నుంచి 8 లోగా వారి ఓటును నమోదు చేస్తామని తెలిపారు. ఎసెన్షియల్ సర్వీసెస్ ఓటర్లు ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ల ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవాలని వివరించారు. ఫార్మ్-13%ూ, 13దీ, 13జ% ల్లో పోస్టల్ బ్యాలెట్ పేపర్ సీరియల్ నంబర్, అటెస్టెడ్ సంతకంతో పాటు వివరాలను సరైన విధంగా జాగ్రత్తగా నమోదు చేయాలన్నారు. ఎక్కడ ఎటువంటి తప్పులు లేకుండా క్షుణ్ణంగా పరిశీలించి నమోదు చేయాలని సూచించారు. ప్రతి ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ల వద్ద ఫ్లెక్సీ లు ఏర్పాటు చేసి ఓటర్లకు అవగాహన కల్పించాలన్నారు. నిబంధనల మేరకు ఆయా ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ కేంద్రాల లోపలికి మొబైల్ ఫోన్లను అనుమతించరాదని పేర్కొన్నారు. ఎవరైనా అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అదే విధంగా ప్రతిరోజూ పోస్టల్ బ్యాలెట్ వివరాలను రిజిస్టర్ లలో నమోదు చేసి సరైన విధంగా నిర్వహించి, రిపోర్టును ఇవ్వాలన్నారు. ఇంటి నుంచి ఓటు వేసే ప్రక్రియను అత్యంత పకడ్బందీగా వీడియో రికార్డింగ్ తప్పనిసరిగా సరిగ్గా నిర్వహించాలని తెలిపారు. అంతకుముందు పోస్టల్ బ్యాలెట్ పై అధికారులకు, పోస్టల్ బ్యాలెట్ టీం సభ్యులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ ఇచ్చి అవగాహన కల్పించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా శిక్షణ నిర్వాహక నోడల్ అధికారి, జెడ్పీ సీఈఓ అనిల్ కుమార్, సెక్టోరల్ అధికారులు, పోస్టల్ బ్యాలెట్ టీమ్స్, సంబంధిత ఎన్నికల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఈవిఎం లకు రాజకీయ పార్టీల నేతల సమక్షం లో సీల్ వేసిన కలెక్టర్ సిక్త పట్నాయక్



**వరంగల్ , అక్షిత బ్యూరో:**

శనివారం వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లోని ఈవీఎంల స్ట్రాంగ్ రూముల వద్ద వరంగల్ లోక్ సభ నియోజకవర్గం పరిధిలో ఉన్న హనుమకొండ జిల్లాకు సంబంధించి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఇతర అధికారులు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎంల కేటాయింపు చేశారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈవీఎంల కేటాయింపు జరగగా హనుమకొండ జిల్లాకు సంబంధించిన ఈవీఎంల స్ట్రాంగ్ రూములకు తరలించగా వాటిని అక్కడ భద్రపరిచి సీల్ వేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ జిల్లాలోని రెండు నియోజకవర్గాలకు కేటాయించిన ఈవీఎంలకు ఎక్కడ కూడా పొరపాట్లు లేకుండా అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా హనుమకొండ, పరకాల ఏఆర్వోలు వెంకటేష్, నారాయణ, ఇతర అధికారులతో పాటు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న హాస్టల్ కిరాణా వస్తువులను పట్టుకున్న సీ. ఆర్. పి. ఎఫ్. నాయకులు

## అధికారుల సమక్షంలోనే సిబ్బంది తరలింపు నిర్వాహకం

## తిరిగి హాస్టల్ లోకి కిరాణావస్తువులను చేర్చిన నాయకులు

**యాదాద్రి భువనగిరి అక్షిత బ్యూరో**

భువనగిరి సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలలో ఫుడ్ పాయిజన్ జరిగి ఓ విద్యార్థి మరణించిన సంఘటన పై పూర్తి విచారణ జరగక ముందే సిబ్బంది హాస్టల్ నుండి మిగిలి ఉన్న కిరాణా వస్తువులను ఆటోలో అక్రమంగా తరలిస్తుండగా, చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోర్స్ సభ్యులు ఆటోను అడ్డగించి నిలిపివేసిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. హాస్టల్ లో కలుషిత ఆహారం తీసుకొని కొందరు విద్యార్థులు అస్వస్థతకు గురై, ఆరవ తరగతి చదువుతున్న విద్యార్థి సి.ఎచ్ ప్రశాంత్ మృతి చెందిన విషయం తెలిసిందే. కానీ ఫుడ్ పాయిజన్ కు కారణమైన కిరాణా వస్తువులను ఆటో నెంబర్ %ూ 27/ు% 2170 ఆటో లో శనివారం మధ్యాహ్నం అక్రమంగా తరలిస్తుండగా యాదాద్రి భువనగిరి జిల్లా బాలల హక్కుల సంఘం నాయకులు కొడారి వెంకటేష్, భువనగిరి కాంగ్రెస్ పార్టీ నాయకులు బుగ్గ రమేష్ లు ఆటోను అడ్డగించి, ఆటోలోని కిరాణా వస్తువులను తిరిగి హాస్టల్ లోకి పంపించారు. ఈ సందర్భంగా బాలల హక్కుల పరిరక్షణ వేదిక నాయకులు కొడారి వెంకటేష్ మాట్లాడుతూ గురుకుల పాఠశాలల కో- ఆర్డినేటర్ రజని మేడం, రెవెన్యూ డివిజన్ అధికారి అమరేందర్, జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి, జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారి జైపాల్ రెడ్డి లు హాస్టల్ తనిఖీ చేస్తున్న సమయంలోనే హాస్టల్ సిబ్బంది అక్రమంగా కిరాణా వస్తువులను ఆటోలో తరలించే ప్రయత్నం చేసారని ఆయన ఆరోపించారు. ఆటోను ఆపి డ్రైవర్ ను అడుగుతున్న సమయంలో హాస్టల్ సిబ్బంది ధనుంజయ్ వచ్చి ఆర్డీవో అనుమతి తో పంపిస్తున్నామని చెప్పగా ఆర్డీవో కు ఫోన్ చేయగా నాకు సంబంధం లేదని చెప్పాడని వెంకటేష్ తెలిపారు. ఆటోను స్వాధీనం చేసుకుని పంచనామా చేయాలని పట్టణ ఎస్సై అరుణ్ కుమార్ కు ఫోన్ లో ఫిర్యాదు చేయగా, మాకు సంబంధం లేదని, కిరాణా వస్తువుల శాంపిల్స్ ఫుడ్ ఇన్స్పెక్టర్ ద్వారా గతంలోనే సేకరించినట్లు ఎస్సై అన్నట్లు వెంకటేష్ తెలిపారు. గురుకుల పాఠశాల రీజనల్ కో- ఆర్డినేటర్ రజని మేడంకు ఫోన్ చేయగా ఆమె స్పందించక స్పందించక పోవడంతో అట్టి కిరాణా వస్తువులను తిరిగి హాస్టల్ లోకి పంపించామని ఆయన అన్నారు. గురుకుల పాఠశాలలకు సరఫరా చేసే కిరాణా వస్తువులలో నాణ్యత లోపించినట్లు స్పష్టంగా అర్థం అవుతుందని ఆయన అన్నారు. కిరాణా వస్తువులను సరఫరా చేసే కాంట్రాక్టర్ పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. హాస్టల్ లో జరిగిన సంఘటన పై పూర్తి స్థాయిలో విచారణ ముగిసేవరకు ఎలాంటి కిరాణా వస్తువులను హాస్టల్ నుండి తరలించరాదని ఆయన డిమాండ్ చేశారు. ఆహార భద్రతా అధికారులు శాంపిల్స్ సేకరించి, ల్యాబ్ కు పంపించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రశాంత్ మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అధికారులను ఆయన కోరారు.





# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దూరవిద్య మొదటి సంవత్సరం సెమిస్టర్ బి1 పరీక్షకు చివరి తేదీ మే 6

**రంగారెడ్డి అక్షిత ప్రతినిధి:**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం విద్యార్థులు డిగ్రీ మొదటి సంవత్సరం సెమిస్టర్‌బి1 పరీక్ష ఫీజు మే 6 తేదీ లోపు చెల్లించాలని గవర్నమెంట్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. కె. ప్రభు, అధ్యాపక సహాయ కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ .జి .నాగోజి తెలిపారు. బి ఏ , బీకాం, విద్యార్థులు పేపర్ కు రూ,150/చొప్పున చెల్లించాలన్నారు. బీఎస్సీ కంప్యూటర్ విద్యా ర్థులు పేపర్ కు రూ.150/, ప్రాక్టికల్ పరీక్షలకు అదనంగా రూ.150/బిచెల్లించాల్సి ఉంటుందన్నారు. సెమిస్టర్‌బి1 పరీక్షలు వచ్చే నెల 26 నుంచి జూన్ ఒకటవ తేదీ వరకు జరుగుతాయని తెలిపారు.

# అకాల వర్షాలతో రైతులకు నష్టమే

**చేర్యాల,ఏప్రిల్ 20 అక్షిత ప్రతినిధి:**

సిద్దిపేట జిల్లా చేర్యాల మండలంలోని ఆకునూరు చేర్యాల రాంపురం దొమ్మాట తదితర గ్రామాలలో శనివారం ఈదురుగాడుపుల తో కురిసిన అకాల వర్షానికి ఆకునూరు గ్రామంలో ఓ రైతుకు చెందిన వ్యవసాయ పొలంలో ఉన్న కరెంటు స్తంభాలు పడిపోగా, కొన్నిచోట్ల మామిడికాయలు రాలి, వరి ధాన్యం తడిసినాయి. ఈ సందర్భంగా స్థానిక రైతులు మాట్లాడుతూ ఈ అకాల వర్షాల వల్ల రైతులకు నష్టమే తప్ప లాభం ఏమి ఉండదని అన్నారు. ఈ ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు కురవడంతో, వ్యవసాయ రైతులు, ఇళ్లల్లో ఉన్న ప్రజలు ఏదో ఒకచోట పిడుగుపాటు శబ్దాలకు ప్రాణాలను అరిచేతిలో అడ్డుపెట్టుకొని ఉంటారని తెలిపారు. అందుకనే అకాల వర్షాలు కురిసే సమయంలో రైతులు పశువులను గొర్ల మేకలను కాపాడిన, ఇళ్లలో కుటుంబీకులు జాగ్రత్త ఉన్న , పిడుగుపాటు వర్షాలకు ఏదో ఒకచోట పాడి పశువులు మరియు మనుషులకు ప్రాణ నష్టం జరుగుతుందని, వర్షాలకు ఇంటి పైకప్పు కూలుట, రైతు కష్టపడి పండిస్తే కోతకు వచ్చిన వరి, మామిడి బత్తాయి అరటి వంటి తోటలు నేలపాలై నష్టాలే ఉంటాయని రైతుకు మిగిలేది ఏమీ లేదని తెలిపారు.

# ఖమ్మం ఎంపి బరిలో స్వతంత్ర అభ్యర్థిగా షేక్ బాజీ బాబా

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

లోకసభ సాధారణ ఎన్నికలను పురస్కరించుకుని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గానికి స్వతంత్ర అభ్యర్థి గా షేక్ బాజీ బాబా శనివారం నామినేషన్ దాఖలు చేశారు.గతంలో బీఆర్ యస్ విధ్యార్ధి విభాగంలో చురుకుగా పనిచేశారు.ముస్లీం మైనార్టీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఖమ్మం ఎంపి టిక్కెట్ ముస్లీంలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఖమ్మంలో ఎంపి ఆభ్యర్డిగా నామా ను బీఆర్ యస్ ప్రకటించటంతో స్వతంత్ర్య ఆభ్యర్డిగా బరిలో దిగారు.

# నారీ శక్తి సత్తాచాటుదాం.. సైదిరెడ్డి గెలుపుకు పునాదులమవుదాం ..పోకల వెంకటేశ్వర్లు

**గరిడేపల్లి, అక్షిత న్యూస్**

నరేంద్రమోడీ సారథ్యంలోని భారతీయ జనతాపార్టీ నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి "శానంపూడి సైదిరెడ్డి" గెలుపుకు పునాదుల మవుతూ నారి శక్తి సత్తా చాటుదా మని భాజపా జిల్లా ఉపాధ్యక్షులు, టీఏసి బోర్డు మెంబర్ పోకల వెంకటేశ్వర్లు పిలుపుని చ్చారు. శనివారం నల్లగొండలోని జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహిస్తున్న "నారీ శక్తి అభియాన్" కార్యక్రమానికి గరిడేపల్లి మండలం నుంచి తరలి వెళ్తున్న మహిళలకు శుభాకాంక్షలు అందిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభేద్యమైన నరేంద్రుడి పాలనతో, కేంద్రంలోని భారతీయ జనతా ప్రభుత్వం మహిళలకు అనేక సంక్షేమ పథకాలు అందించిన ఘనత దక్కిందన్నారు. యావత్ ప్రపంచం ఇవాళ నరేంద్రుడి పాలనను కోరుకుంటుందన్నారు. ముస్లిం మహిళా సోదరీమణులకు సైతం త్రిపుల్ తలాక్ ను రద్దుచేసి ఆత్మవిశ్వాసంతో జీవించేందుకు బాటలు పరిచారన్నారు. 500 ఏళ్ల చరిత్రను తిరగరాస్తు మహిళా భక్తుల అబిష్టాన్ని నెరవేర్చుతూ అయోధ్యలో అబ్బురపరిచేలా బాల రామచంద్రస్వామి ఆలయాన్ని నిర్మించి భారతీయులందరి పాలిట ఆరాధ్యదైవమయ్యారన్నారు . నల్లగొండ పార్లమెంటు పరిధిలోని గ్రామాలన్నింటికీ సకల మౌలిక సదుపాయాలు కల్పించి, మహిళా సోదరీమణులు ఆత్మ నిబ్బరంతో ముందుకు సాగేలా కృషి సెల్పారన్నారు. మే 13న జరగబోయే పార్లమెంటరీ ఎన్నికల్లో భాజాపా అభ్యర్థి "శానంపూడి సైదిరెడ్డి" గెలిపే ధ్యేయంగా ప్రతి మహిళ శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మేకల వెంకటేశ్వర్లు, మండల కోఆర్డినేటర్ సుందరి రమేష్ , మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు కీత శృతి, ప్రధాన కార్యదర్శి బొంత కవిత, మండల నాయకులు మలికంటి యశోద, మలికంటి సునీత, మేకల హైమావతి, సుందరి సుశీల, మలికంటి సుధా, కొణతం జ్యోతి, పగిడి కృష్ణవేణి, కొప్పుల కళావతి, కటికోల మాధవి, కటికోల నాగమణి, తాళ్లపల్లి ఎల్లమ్మ, కటికోల స్ఫూర్తి తదితరులున్నారు.

# రంజిత్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించండి

### బిజెపి బిఆర్ఎస్ రెండు ఒకటే
### కాంగ్రెస్ గ్రాఫ్ పెంచిన భారత్ జోడోయాత్ర
### మోడీ 3వ సారి ప్రధానమంత్రి అయితే దేశానికే ప్రమాదం
### అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



**అక్షిత,వికారాబాద్ జిల్లా బ్యూరో**

చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి రంజిత్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వికారాబాద్ నియోజకవర్గం శాసనసభ్యులు, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గారు అన్నారు. శనివారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని గౌలికర్ ఫంక్షన్ హాల్లో మున్సిపల్ ఫ్లోర్ లీడర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అర్ద సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వికారాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి కార్యకర్తల సమావేశానికి అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బిజెపికి 400 సీట్లు వస్తాయంటున్న మోడీ మాటలు అవాస్తవమని 400 సీట్లు వచ్చే పరిస్థితి లేదని, రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడయాత్రతో కాంగ్రెస్ గ్రాఫ్ బాగా పెరిగిందని అన్నారు. బిజెపి, బిఆర్ఎస్ లు అబద్ధ పార్టీలను ఆయన గడ్డం రంజిత్ రెడ్డి మంచి మనసున్న వ్యక్తి అని ఆయనను గెలిపించి మన సత్తా ఏందో చూపించాలని అన్నారు. రంజిత్ రెడ్డి ఎంపీ ఎన్నికల్లో గెలిస్తే తప్పక కేంద్రమంత్రి అవుతాడని, వికారాబాద్ జిల్లాకు ముఖ్యమంత్రి, స్పీకర్, కేంద్ర మంత్రి, ఉంటారని ఆయన అన్నారు. 3వ సారీ నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయితే దేశం ప్రమాదంలో చిక్కుకుంటుందని ఆయన రాహుల్ గాంధీ ప్రధానమంత్రిగా చూడాలంటే ప్రతి కార్యకర్త రంజిత్ రెడ్డి గెలుపు కోసం సైనికునిగా పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, పిసిసి జనరల్ సెక్రెటరీ రఘువీరారెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్, మాజీ గ్రంథాలయ చైర్మన్ కొండల్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి మహిపాల్ రెడ్డి, శివారెడ్డి పెట్ పి ఎస్ సి ఎస్ మాజీ చైర్మన్ కిషన్ నాయక్, రత్నారెడ్డి, ఎర్రవల్లి జాఫర్, మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వనాథం సత్యనారాయణ, చాపల శ్రీనివాస్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శోభయాత్ర ను ప్రశాంతంగా నిర్వహించుకుందాం

### సెంట్రల్ జోన్ డీసీపీ అబ్దుల్ బారీ

**వరంగల్, అక్షిత బ్యూరో:**

హనుమాన్ శోభా యాత్ర ను ప్రశాంతంగా నిర్వహించుకుందామని సెంట్రల్ జోన్ డీసీపీ తెలిపారు. ఈనెల 23 ట్రైసిటీలో నిర్వహించబోయే హనుమాన్ శోభాయాత్ర ను ప్రశాంతంగా నిర్వహించెందుకు వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు వివిధ పోలీసులు, వివిధ ప్రభుత్వ విభాగాలతో పాటు శోభా యాత్ర నిర్వాహకులతో డీసీపీ సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ శోభా యాత్ర సజావుగా కొనసాగేందుకు బందోబస్తు ఏర్పాట్లు, శోభయాత్ర కొనసాగే మార్గాలు లపై డీసీపీ చర్చించారు. శోభయాత్ర ప్రశాంతంగా నిర్వహణకు నిర్వాహకులు తీసుకోవాల్సిన జాగ్రత్తలతో పాటించాల్సిన నిబంధనలు డీసీపీ పలు సూచనలు చేసారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ వరంగల్ మహానగరంలో అన్ని మతలవారు సోదరభావంతో పండుగలను జరుపుకుంటరాని, వరంగల్ ప్రజల ఇతర ప్రాంతాల వారికి ఆదర్శంగా నిలుస్తున్నారని. ఇదే రీతిలో ఒకరి మతాన్ని గౌరవించుకుంటూ పండుగలను జరుపుకుందామని డీసీపీ తెలియజేసారు. ఈ సమావేశంలో ట్రైనీ ఐపిఎస్ శుభం నాగ్, ఏసీపీలు దేవేందర్ రెడ్డి, నందిరాం నాయక్, సత్యనారాయణ, వరంగల్ గ్రేటర్ మున్సిపల్ అడిషనల్ కమిషనర్ ఆన్సర్ రషీద్, తో పాటు ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ ఇన్స్ స్పెక్టర్లు, రోడ్డు, భవనాలు, మున్సిపల్ అధికారులు, విశ్వహిందూ, భజరంగ్ కార్యకర్తలు పాల్గొన్నారు.